పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 ఆదివారం 13-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04



2లో

# ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర

- మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు: రేవంత్ రెడ్డి
- శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి
- ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస

శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరపున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత



## ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

- రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి
- ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడి
- విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎం

## సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?

- విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్న కేటీఆర్
- పాతకాలపు కరెంట్ కోతలు పునరావృతమవుతున్నాయని విమర్శ
- రేవంత్ సొంత గ్రామంలోనే రైతులు విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారన్న కేటీఆర్



2 లో..

# పంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత ముఖ్యం
- సముద్ర వాణిజ్యానికి పెరుగుతున్న అంతరాయాలపై ప్రధాని మోదీ ఆందోళన
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పెరిగిందన్న ప్రధాని
- బ్రిక్స్ దేశాల మధ్య పెట్టుబడులు, భాగస్వామ్యం పెరగాలని పిలుపు



2లో

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్)

## సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి



- 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్న రాంచందర్ రావు
- సెప్టెంబర్ 7న దీపాలు వెలిగించి మోదీకి శుభాకాంక్షలు తెలపాలని పిలుపు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ - మిగతా 2 లో

## యుద్ధంపై భారత ఆర్మీ మాజీ అధికారుల అదిరిపోయే థియరీ

- నాటో అధ్యయనంలో పదే పదే ప్రస్తావన!
- భారత మాజీ ఆర్మీ అధికారుల పేపర్‌కు అంతర్జాతీయ గుర్తింపు
- నాటో భాగస్వామ్య అధ్యయనంలో 10 సార్లు ప్రస్తావన
- హుడా, రాజన్ కలిసి పరిశోధన పత్రం రూపకల్పన
- ఆధునిక యుద్ధంలో సమాచార ప్రభావంపై వివరణ
- ఏఐ, సోషల్ మీడియా ముప్పులపై పేపర్‌లో విశ్లేషణ



భారత సైనిక ఆలోచనా విధానానికి అంతర్జాతీయ గుర్తింపు - మిగతా 2 లో

## లష్కరే తోయిబా నేతలతో కలిసి వేదిక పంచుకున్న రషీద్

- హాఫీజ్ సయీద్‌కు నేను బానిస అంటూనే భారత్‌కు పాకిస్థాన్ మాజీ మంత్రి బెదిరింపులు
- ఉగ్రవాది హాఫీజ్ సయీద్‌కు తాను బానిసనన్న పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్
- పాకిస్థాన్ వైపు చూస్తే భారత్‌లో పక్షులు కూడా కూయవంటూ హెచ్చరిక
- రషీద్ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్.. విమర్శల వెల్లువ



పాకిస్థాన్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముంబై ఉగ్రదాడుల సూత్రధారి, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు తాను 'గులాం'ను (బానిసను) అని ఆయన బహిరంగంగా ప్రకటించారు. లష్కరే తోయిబా - మిగతా 2 లో

## 250 రోజులుగా సముద్రంలోనే అమెరికా యుద్ధనౌకలో ఏం జరుగుతోంది?

- 9 నెలలుగా సముద్రంలోనే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌక
- 250 రోజులు తీరానికి దూరంగా ఉన్న నౌకలోని సిబ్బంది
- నావికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడినట్లు కుటుంబాల ఆవేదన
- సుదీర్ఘ మోహరింపుతో తీవ్ర మానసిక ఒత్తిడిలో సిబ్బంది
- నీరు, ఆహారం, పారిశుద్ధ్యంపైనా కుటుంబాలు ఫిర్యాదు



ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దాదాపు తొమ్మిది నెలలుగా సముద్రంలోనే ఉన్న నౌకలో పలువురు నావికులు ఆత్మహత్యాయత్నాలకు - మిగతా 2 లో

## ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు



- కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్
- చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ
- బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్
- బీసీ, మైనారిటీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారని విమర్శ
- తాను నాటిన తప్పుడు విత్తనాలే రేపు చంద్రబాబును చుట్టుకుంటాయని హెచ్చరిక

రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి - మిగతా 2 లో

## ఖర్గేకు అవమానం రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు



- ఖర్గే పర్యటించిన స్థలాన్ని శుద్ధి చేయడంపై షర్మిల తీవ్ర ఆగ్రహం
- ఇది దళితుల వ్యక్తిత్వానికి జరిగిన అవమానమంటూ విమర్శ
- బీజేపీ కుల వివక్షకు, విభజన రాజకీయాలకు నిదర్శనమని ఆరోపణ
- ఆగస్టు 14న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, సత్యాగ్రహానికి పిలుపు

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అవమానం - మిగతా 2 లో

# 22ఏ అనేది పొరపాటు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం

- రేవంత్ రెడ్డి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్
- మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్



తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ఖర్గేకు అవమానం.. రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు

మొదటిపేజీ తరువాయి – జరిగిందంటూ, బీజేపీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని బీజేపీ, హిందుత్వ సంస్థలు గంగాజలంతో శుద్ధి చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీజేపీ కుల దురహంకారానికి, దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఆరోపిస్తూ రేపు (ఆగస్టు 14) రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ ఘటనపై షర్మిల తీవ్రంగా స్పందించారు. "బీజేపీ చేసిన హవనం.. దళితుల వ్యక్తిత్వానికి జరిగిన హననం" అని ఆమె అభివర్ణించారు. దళితుల పట్ల వివక్ష చూపడమే బీజేపీ సిద్ధాంతమని, కులమతాల మధ్య విభేదాలు సృష్టించడం ఆ పార్టీ మనస్తత్వమని విమర్శించారు. రామ్ లీలా మైదానంలో ఖర్గే అడుగుపెట్టిన స్థలాన్ని శుద్ధి చేయడం బీజేపీ పాటిస్తున్న అంటరానితనానికి, అసమానతలకు అద్దం పడుతుందని ఆమె మండిపడ్డారు. ఇది సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన చర్య అని, రాజ్యాంగ విలువలను తునాతునకలు చేసే ఈ రాక్షస చర్యను యావత్ దేశం ఖండిస్తోందని తెలిపారు. ఈ సిగ్గుమాలిన చర్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉద్యమిస్తోందని, అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు షర్మిల ప్రకటించారు. ఆగస్టు 14వ తేదీ సాయంత్రం ప్రతి జిల్లా కేంద్రంలో డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో భారీ మార్చ్, సత్యాగ్రహం నిర్వహించాలని ఆమె పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ మార్చ్‌ను స్థానిక అంబేద్కర్ లేదా గాంధీ విగ్రహాల వద్ద ముగించి, ఖర్గేకు సంఘీభావంగా సత్యాగ్రహం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, పార్టీ అనుబంధ విభాగాలు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని షర్మిల కోరారు. ఇటువంటి వివక్ష, విభజన కుట్రలను దేశ ప్రజలు సహించబోరని బీజేపీకి శక్తివంతమైన సందేశం పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం

మొదటిపేజీ తరువాయి – తరహాలో తీర్చిదిద్దుతున్నామని మాజీ మంత్రి, స్థానిక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని శ్రీరామకుంట శ్మశానవాటికలో సాగుతున్న సుందరీకరణ పనులను ఆయన ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన... మిగిలిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్మశానవాటిక ప్రాంగణంలో పచ్చదనం పెంచేలా మరిన్ని మొక్కలు నాటాలని హరీశ్ సూచించారు. ప్రజల రాకపోకలకు వీలుగా సీసీ రోడ్లు, భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలు వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా... వెంటనే సరైన లైటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. వీటితో పాటు టాయిలెట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి శుభ్రత ఉండేలా చూడాలన్నారు. పర్యావరణహిత పద్ధతిలో బయోగ్యాస్ ద్వారా దహన సంస్కారాలు నిర్వహించేలా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

## యుద్ధంపై భారత ఆర్మీ మాజీ అధికారుల అదిరిపోయే థియరీ

మొదటిపేజీ తరువాయి – లభించింది. భారత ఆర్మీ మాజీ అధికారులు లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ హుడా, లెఫ్టినెంట్ కల్నల్ పవిత్రన్ రాజన్ రూపొందించిన పరిశోధన పత్రాన్ని నాటో భాగస్వామ్యంతో వెలువడిన అంతర్జాతీయ అధ్యయనంలో పలుమార్లు ప్రస్తావించారు. 'హైబ్రిడ్ వార్: థ్రెట్స్ టు పవర్ గ్రిడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' పేరుతో వచ్చిన ఈ అధ్యయనంలో భారత మాజీ సైనికాధికారుల పత్రాన్ని కనీసం 10 సార్లు ఉటంకించారు. హుడా, రాజన్ కలిసి 'బియాండ్ ది కైనెటిక్: డీకన్‌స్ట్రక్టింగ్ వార్‌ఫేర్ ఇన్ ది సోషియో–టెక్నికల్–కాగ్నిటివ్ బాటిల్‌స్పేస్' పేరుతో పరిశోధన పత్రాన్ని రూపొందించారు. న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ డిఫెన్స్ రీసెర్చ్ (సీఎస్‌డీఆర్) దీన్ని జనవరి 2026లో ప్రచురించింది. ఆధునిక యుద్ధం అంటే కేవలం సైన్యం, ఆయుధాలతో చేసే పోరాటం కాదని ఈ పత్రం వివరించింది. ప్రజల్లో సమాచార ప్రవాహం, సోషల్ మీడియా, డిజిటల్ వేదికలు, కృత్రిమ మేధ వంటి అంశాలు కూడా యుద్ధ ఫలితాలను ప్రభావితం చేయగలవని పేర్కొంది. ప్రజల ఆలోచనలు, నిర్ణయాలను ప్రభావితం చేయడం ద్వారా ప్రత్యర్థి దేశ సామర్థ్యాన్ని దెబ్బతీయవచ్చని వివరించింది. ఈ అంశాలను నాటోకు అనుబంధంగా వచ్చిన అధ్యయనంలో 'ఏఐ అండ్ కాగ్నిటివ్ వార్‌ఫేర్' అధ్యాయంలో విస్తృతంగా ప్రస్తావించారు. ఓఓడీఏ (ఆబ్జర్వ్, ఓరియంట్, డిసైడ్, యాక్ట్) విధానాన్ని కూడా ఇందులో చర్చించారు. ప్రత్యర్థి నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా 'కాగ్నిటివ్ డామినెన్స్' సాధించవచ్చని పేర్కొన్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ వంటి సాంకేతికత వినియోగం, క్లియర్‌వ్యూ ఏఐ ద్వారా రష్యా సైనికులను గుర్తించే ప్రయత్నాలను కూడా ఈ అధ్యయనం ప్రస్తావించింది. విద్యుత్ గ్రిడ్‌పై దాడులు, తప్పుడు సమాచారం, మానసిక యుద్ధం, ఏఐ ఆధారిత గందరగోళం వంటి అంశాల్లోనూ హుడా, రాజన్ పరిశోధనను ఉటంకించింది. ఈ అంతర్జాతీయ గుర్తింపుపై మాజీ ఆర్మీ చీఫ్, మిజోరం మాజీ గవర్నర్ జనరల్ వీకే సింగ్ హర్షం వ్యక్తం చేశారు. హుడా, రాజన్ పరిశోధనకు లభించిన గుర్తింపు భారత వ్యూహాత్మక ఆలోచనా విధానానికి 'మైలురాయి' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి

మొదటిపేజీ తరువాయి – వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా మరింత చేరువ కావడం, అలాగే పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

## పంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

మొదటిపేజీ తరువాయి – ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్'లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం దినదినాభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను బ్రిక్స్ దేశాలు కలిగి ఉన్నాయని వివరించారు. ప్రపంచ జీడీపీ సుమారు 2.5 రెట్లు వృద్ధి చెందగా, బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 4.5 రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచ సగటు వృద్ధి కన్నా దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. బ్రిక్స్ దేశాలు సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారుతున్నాయని ప్రధాని ప్రశంసించారు. ఈ ఆర్థిక శక్తిని ప్రపంచానికి మేలు చేకూర్చే ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బ్రిక్స్ సభ్య దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లలో ఇదే అతిపెద్దదని, దీనికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.

## సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?

మొదటిపేజీ తరువాయి – తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాతకాలపు కరెంటు కోతలు పునరావృతమవుతున్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి చెందిన రైతులు తమ కష్టాలను వెళ్లబోసుకుంటున్న వీడియోను సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పంచుకుంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి వచ్చిన అసలైన మార్పు ఇదేనా?" అని కేటీఆర్ తన పోస్టులో ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ఆయన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనే రైతులు విద్యుత్ కోతలతో విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా వోల్టేజ్, సమయానికి కరెంటు రాకపోవడంతో పొలాలకు నీళ్లు పారక పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు.

# ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు

మొదటిపేజీ తరువాయి – అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాను ఇవాళ జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహావృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు. "ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపాడని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్సైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని ఆరోపించారు. దాడికి గురైన విరూపాక్షి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, అర్ధరాత్రి 2:45 గంటలకు వందల మంది పోలీసులు దొంగల్లా ఆయన ఇంటిపై పడి, తలుపులు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లు అరెస్టు చేశారని జగన్ మండిపడ్డారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 38 మందిపై మూడు వేర్వేరు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరును ఎఫ్‌ఐఆర్‌లో రెండుసార్లు చేర్చడం చూస్తే, కేసు ఎంత కట్టుకథో అర్థమవుతోందన్నారు. ఈ ప్రభుత్వం బీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వాన్ని అణిచివేసేందుకు కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ యాక్సిడెంట్‌ను హత్యాయత్నంగా చిత్రీకరించడం, మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై కిడ్నాప్ కేసు పెట్టడం, కారుమూరు సునీల్‌పై అక్రమ కేసులు బనాయించడం వంటివి ఇందులో భాగమేనని విమర్శించారు.

# సీడ్ యాక్సెస్ రోడ్డు.. నూతన స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి – అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మించిన నూతన స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఉండవల్లి వద్ద ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అనంతరం స్వయంగా కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు, రహదారి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులు, స్థానికులను ఉద్దేశించి ఆయన అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన అన్నదాతలు చేసింది కేవలం భూత్యాగం మాత్రమే కాదని, రాబోయే తరాలకు, ప్రపంచానికే ఆలోచింపజేసే ఒక గొప్ప స్ఫూర్తినిచ్చారని సీఎం చంద్రబాబు కొనియాడారు. రాజధాని నిర్మాణంలో రైతులను నేరుగా భాగస్వాములను చేయాలనే మహోన్నత ఆలోచనతోనే తాము ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఉంచిన నమ్మకంతో నోటిఫికేషన్ ఇచ్చిన కేవలం 58 రోజుల్లోనే 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ఉదారత చూడలేమని చెబుతూ అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను స్మరించుకుంటూ, నాడు మనకు రాజధాని ఎక్కడ నిర్మించాలో, ఎటు వెళ్లాలో తెలియని గందరగోళం నెలకొందని తెలిపారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికలు, మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా ఎంపిక చేశామని చెప్పారు. నాడు ఏమీ లేని శూన్యం నుంచి నేడు ప్రపంచం గర్వించే రీతిలో స్వయంగా రాజధానిని నిర్మించుకునే స్థాయికి చేరుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని ప్రస్తావిస్తూ... నాడు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, హైటెక్ సిటీ నిర్మిస్తుంటే చాలామంది హేళనగా మాట్లాడి ఎగతాళి చేశారని సీఎం గుర్తుచేశారు. కానీ నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందంటే ఒక నాయకుడిగా తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నాడు చేసిన అభివృద్ధి వల్ల అక్కడ 42 శాతం మంది ప్రజలు బాగుపడ్డారని, మిగిలిన 58 శాతం ఉన్న మన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఒక సమర్థవంతమైన, ప్రపంచస్థాయి రాజధాని కావాలనే దృఢ సంకల్పంతోనే అమరావతికి శ్రీకారం చుట్టానని స్పష్టం చేశారు. సైబరాబాద్ నిర్మాణం కోసం తాను అమెరికా వెళ్తే, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరం కావాలని తొలిసారి సింగపూర్ వెళ్లానని చెప్పారు. ఈ నగరంలో కేబుళ్లు ఏవీ పైన కనిపించవని, పూర్తి పర్యావరణహితంగా ప్రపంచంలోనే నంబర్ వన్ గ్రీన్ సిటీగా అమరావతి నిలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అమరావతిని కేవలం 'గ్రాఫిక్స్' అని విమర్శించిన వారు ఇప్పుడు ప్రత్యక్షంగా వచ్చి చూస్తే ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏంటో కళ్లకు కట్టినట్లు తెలుస్తుందని సూచించారు. ఈ మహోన్నత కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సీఆర్‌డీఏ అధికారులు, వేలాది మంది అమరావతి రైతులు, స్థానికులు పాల్గొన్నారు. అమరావతిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం 21.77 కిలోమీటర్ల పొడవైన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభించిన చంద్రబాబు బకింగ్‌హామ్ కెనాల్‌పై 4 వరుసల స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. అమరావతి రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఈ–3 సీడ్ యాక్సెస్ రోడ్ రెండో దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాజధాని కనెక్టివిటీని బలోపేతం చేసే లక్ష్యంతో మొత్తం రూ.1,519 కోట్ల భారీ వ్యయంతో 21.77 కిలోమీటర్ల పొడవున, 60 మీటర్ల వెడల్పుతో 9 లేన్ల రహదారిగా దీనిని రూపొందిస్తున్నారు. విజయవాడ–మంగళగిరి హైవేను అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై 478 మీటర్ల పొడవునా నూతనంగా నిర్మించిన 4 వరుసల స్టీల్ బ్రిడ్జిని కూడా సీఎం ప్రారంభించారు. ఇది రాజధాని ప్రాంతానికి రాకపోకలను మరింత సులభతరం చేయనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డుకు సమీపంలో అధికారులు, ఉద్యోగుల కోసం నిర్మించిన 9 టవర్లలోని 216 క్వార్టర్ల పనులన్నీ (ఇంటీరియర్స్ సహా) పూర్తయ్యాయి. అధికారులు వీటికి సంబంధించిన తాళాలను సీఎం చంద్రబాబు నాయుడికి అందజేయనున్నారు.

# గతంలో కోర్టుకెళ్లిన మీరే.. ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?

మొదటిపేజీ తరువాయి – ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "వేలం వేయాలని ప్రతిపాదించిన రాయదుర్గం పాన్‌మక్తా గ్రామంలోని సర్వే నంబర్ 83ని ఇప్పటికే హెరిటేజ్ సైట్‌గా ప్రకటించారు. దీని యాజమాన్య హక్కులపై ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు మధ్య న్యాయవివాదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి కేసులు పరిష్కారం కానప్పుడు థర్డ్ పార్టీ ప్రయోజనాలు కల్పించవద్దని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది" అని హరీశ్ రావు తన లేఖలో గుర్తుచేశారు. ఇదే భూముల పరిరక్షణ కోసం 2020లో రేవంత్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని చెప్పారు. "అప్పుడు కోర్టుకెక్కిన మీరే, ఇప్పుడు సీఎం అయ్యాక వివాదాస్పద ఆస్తిపై థర్డ్ పార్టీ హక్కులు ఎలా కల్పిస్తారు?" అని ప్రశ్నించారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఆ భూమిపై ఎస్బీఐ యాజమాన్య హక్కులను ప్రకటించిందని, ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉందని హరీశ్ రావు తెలిపారు. ఈ కేసు తేలకుండానే, అదే సర్వే నంబర్‌లోని మరో 10.63 ఎకరాలను వేలం వేయడం పరిపాలనా విచక్షణను, ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తోందని విమర్శించారు. భూమి యాజమాన్య హక్కులు చట్టబద్ధంగా తేలే వరకు ఎలాంటి వేలం, బదిలీ, రిజిస్ట్రేషన్ లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు. వారసత్వ ఆస్తికి సంబంధించిన రికార్డుల గల్లంతుపై విచారణ జరిపించాలని, వక్ఫ్ రికార్డుల మాయంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ఈ విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# 250 రోజులుగా సముద్రంలోనే అమెరికా యుద్ధనౌకలో ఏం జరుగుతోంది?

మొదటిపేజీ తరువాయి – పాల్పడినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కొందరు నౌక నుంచి సముద్రంలోకి దూకేందుకు ప్రయత్నించగా తోటి సిబ్బంది అడ్డుకున్నట్లు 'మిలిటరీ టైమ్స్' కథనం తెలిపింది. సుమారు 5,000 మంది నావికులు, మెరైన్లు ఉన్న ఈ యుద్ధనౌక వరుసగా 250 రోజులుగా తీరానికి చేరలేదు. సుదీర్ఘ మోహరింపు, పదేపదే పొడిగింపులు సిబ్బందిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. శాన్ డియాగోలో నిర్వహించిన సమావేశంలో దాదాపు 200 మంది కుటుంబ సభ్యులు నేవీ ఉన్నతాధికారులను నిలదీశారు. ఓ మహిళ తన భర్త అదే రోజు తనకు సందేశం పంపాడని చెప్పారు. "రేపు నిద్ర లేవకపోతే బాగుంటుందని" అతడు చెప్పినట్లు తెలిపారు. నేవీ నాయకత్వంపై తమ నమ్మకం దెబ్బతిన్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త నౌక నుంచి దూకేందుకు ప్రయత్నించాడని మరో నావికుడి భార్య తెలిపింది. సుదీర్ఘ మోహరింపుతో తీవ్రంగా అలసిపోయిన అతడు భవిష్యత్తుపై భయపడుతున్నట్లు చెప్పారు. మరో ఘటనలో నౌక నుంచి దూకేందుకు ప్రయత్నించిన సహచరుడిని ఓ నావికుడు పట్టుకుని వెనక్కి లాగినట్లు సమాచారం. అబ్రహం లింకన్ గత నవంబర్ 21న శాన్ డియాగో నుంచి బయలుదేరింది. తొలుత పసిఫిక్ ప్రాంతానికి వెళ్లాల్సి ఉండగా ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మధ్యప్రాచ్యానికి మళ్లించారు. అప్పటి నుంచి సిబ్బందికి తీరంలో గడిపే అవకాశం చాలా తక్కువగా లభించింది. డిసెంబరులో గువామ్‌లో, జులైలో ఒమన్‌లో కలిపి రెండు రోజులు మాత్రమే నేలపై గడిపినట్లు సమాచారం. మే నెలలో మోహరింపు ముగియాల్సి ఉంది. యుద్ధం కొనసాగడంతో పలుమార్లు పొడిగించారు. ప్రస్తుతం నౌక ఇరాన్‌పై యుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటోంది. సిబ్బంది నివాస పరిస్థితులపైనా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. బూజు పట్టిన షవర్లు, పనిచేయని మరుగుదొడ్లు, వారాల తరబడి పనిచేయని లాండ్రీ యంత్రాలు, వేడి నీటి కొరత ఉన్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. సబ్బు, డియోడరెంట్, టూత్‌పేస్ట్ కూడా అందుబాటులో లేని సందర్భాలు ఉన్నాయని ఆరోపించారు. ఆహారం పరిమితంగా ఉంటోందని కూడా ఫిర్యాదులు వచ్చాయి. కాలిఫోర్నియా కాంగ్రెస్ సభ్యుడు మైక్ లెవిన్ ఈ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. సైనికులకు కనీసం వేడి నీరు, పనిచేసే మరుగుదొడ్డి, తగిన ఆహారం అందించాల్సిన బాధ్యత నేవీపై ఉందని అన్నారు.

## ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది



మొదటిపేజీ తరువాయి – తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం సమగ్రంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అధిక వ్యయం కావడం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు/సుంకాల వల్ల ఒక్క మెగావాట్ ప్రాజెక్టుపై దాదాపు రూ. 1.30 కోట్ల మేర అదనపు భారం పడుతోందని, ఈ నిబంధనలను కేంద్రం సడలిస్తే రాష్ట్రానికి సోలార్ విభాగంలో పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయం పెరగడంతో విద్యుత్ డిమాండ్ ఏకంగా 19,000 మెగావాట్లకు చేరిందని తెలిపారు. పేదలు, రైతుల విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం ఏటా రూ. 19,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉచిత సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేస్తున్నట్లు భట్టి ప్రకటించారు. అమ్రాబాద్ పరిధిలోని 80 గ్రామాలను పూర్తిస్థాయిలో సోలరైజ్ చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, అక్కడ స్వతంత్ర 'మైక్రో గ్రిడ్లు' నిర్మించేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. సాధారణ రైతులు, ప్రజలు తమ ఇళ్లు, పొలాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

## ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర



మొదటిపేజీ తరువాయి – లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు. పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా ఉంటే, ఓటర్ల జాబితాలో మాత్రం కేవలం 88 కోట్లే చూపిస్తున్నారని, అంటే దాదాపు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని వివరించారు. ఎమ్మెల్యేగా మళ్లీ గెలవాలనుకునే ప్రతీ ఒక్కరూ తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కు పరిరక్షణను అత్యంత తీవ్రంగా పరిగణించాలని నిర్దేశించారు. శాసనసభ చర్చల్లో క్రమం తప్పకుండా పాల్గొనాలని, హాజరు శాతాన్ని కాపాడుకుంటూ స్థానిక సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

# తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా నిర్వహించలి

సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం, సెప్టెంబర్ 12:–** తెలంగాణ విముక్తి దినమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 11న బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పోరాటంతో 10 వేల గ్రామాలు విముక్తమై, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందన్నారు. సాయుధ పోరాట చరిత్రతో సంబంధం లేని బీజేపీ నేతలు దానిని హిందూ–ముస్లింల వివాదంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. షేక్ బంధగి, షోయబుల్లా ఖాన్, మఖ్దూం మొహియుద్దీన్ వంటి ముస్లిం యోధులు కూడా నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పార్టీ పరంగానే నిర్వహిస్తోందని ఆరోపించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో నిజాం పాలిత ప్రాంతాల్లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు నిర్వహించరని ప్రశ్నించారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారీ




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12 :** జన్నారం మంచిర్యాల జిల్లా పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేయించారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన మట్టి వినాయకులను ఉపయోగించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా, భక్తిశ్రద్ధలతో స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకులను సోమవారం ఉదయం 7:00 గంటలకు శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ కుమార్ తెలియజేయడం జరిగింది రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా, పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలనిపాఠశాల యాజమాన్యం కోరింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వాటర్ ఫ్లోడింగ్ ను ఐ టి సి అధికారులతో కలిసి పరిశీలించిన సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్



**బూర్గంపాడు సెప్టెంబరు 12: పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** సారపాక లోసత్యనారాయణ స్వామి గుడి నుండి మెయిన్ రోడ్డు మీదుగా గోదావరిలో నీటిని కలపటానికి డ్రైనేజీ వాటర్ ఫ్లోడింగ్ ను ఐటిసి అధికారులతో సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ కలిసి పరిశీలించారు. ప్రజల శ్రేయసు కోసం కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా వర్షపు నీటిని డ్రైనేజీలో ఎంత ఫ్లోటింగ్ తో పరుగులు పెడుతుందో పరిస్థితినీ పరిశీలించి త్వరలోనే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టుటకు తగు చర్యలు తీసుకోవాలని ఐటిసి అధికారులను కోరారు. సి ఎస్ ఆర్ నిధులతో ఐటీసీ సహకారం మేరకు ఖర్చుకు వెనకాడకుండా ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సుందరమందరంగా తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట పాలకవర్గ సభ్యులు ఏసోబు, గ్రామపంచాయతీ ఈవో జి రవికుమార్, ఐటీసీ అధికారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## హమారా ప్రసాద్ ని దేశ బహిష్కరణ చెయ్యాలి దళిత సంఘాల డిమాండ్

**కొత్తగూడెం సెప్టెంబర్ 12 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద అమర ప్రసాద్ అనే వ్యక్తి అంబేద్కర్ మీద కల్పిత నాయకుడని అంబేద్కర్ కి వ్యతిరేకంగా ఒక పుస్తకం ప్రింట్ చేసి నట్లు సమాచారం పుస్తకం రిలీజ్ కాకుండా తక్షణమే ఆయన మీద చర్య తీసుకోవాలి అని దళిత సంఘాలు కోరారు తక్షణమే చర్య తీసుకోవాలి అని చర్య తీసుకుని పక్షాన లోభారతదేశంలో ఉన్న దళిత సామాజిక వర్గాల లక్షలాది మంది ఉద్యమం చేస్తారని హమారా ప్రసాద్ ని తెలంగాణలోని బహిష్కరించాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నారుచట్టం ప్రకారంగా ఏ విధంగా ఉంటే ఆ విధంగా ఆయన మీద చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేశారు






# సర్ పక్రియలో నోటీసులు అందిన ఓటర్లందరూ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచారం అందించాలి తహసీల్దార్ కె ఆర్ కే ప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము) భూర్గంపాడు, సెప్టెంబర్ 12:–** వీసారపాక గ్రామపంచాయతీ సర్ ప్రక్రియ లో నోటీసులు అందిన ప్రతి ఒక్క ఓటరు గ్రామ పంచాయతీ కార్యాలయం కి వచ్చి తమ దగ్గర ఉన్న ఆధారాలు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని బూర్గంపాడు మండలం తహసీల్దార్ కె ఆర్ కే ప్రసాద్ తెలిపారు. శనివారం సారపాక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ లో సర్పంచ్ గుగులోత్ కిషోర్ నాయక్ అధ్యక్షతన దీూ, దీూ సంబంధిత అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ ప్రక్రియ పూర్తి చేయాలని అందులో భాగంగా ఓటర్ల జాబితాలో పేర్లు ఉండి అక్షరాలు తప్పులు పడిన వారికి నోటీసులు అందజేయడం జరిగిందని అన్నారు వారి వద్ద నుండి ఆధారాలు సేకరించి తమ ఓటు హక్కు కోల్పోకుండా ఉండేందుకు అధికారులు సూచించిన విధంగా డాక్యుమెంట్స్ డౌన్లోడ్ చేసి యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు, అందుకుగాను సారపాక గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవడం కోసం సహకారం అందించి వేగవంతంగా నోటీసులను పూర్తిచేయాలని కోరారు, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సారపాక పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఒకపక్క భారీ వర్షం పడుతున్నప్పటికీ ప్రజలు ఎవరు తమ ఓటు హక్కు కోల్పోకూడదనే దృఢ సంకల్పంతో కార్యాచరణ ప్రక్రియను పూర్తి చేయడం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు.ఓటర్లు ఎవరు ఆ ధైర్య పడకుండా ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం కదిలి రావాలని అన్నారు. ఓటు హక్కు లేని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జి రవికుమార్, వీఆర్వో లు ప్రసాద్, సీతమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, యూత్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,వార్డు మెంబర్ యేసోబ్,మండల రెవిన్యూ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం






సమయం, ఆర్థిక భారం ఆదా చేసుకోవచ్చు..

కక్షిదారులు రాజీమార్గాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము)మణుగూరు : సెప్టెంబర్ 12:–** వీ లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు ప్రశాంతమైన జీవితాన్ని పొందాలని మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి సూచించారు. మణుగూరు కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. కోర్టుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనివల్ల కక్షిదారులకు విలువైన సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందన్నారు. వివాదాలను సంవత్సరాల తరబడి కొనసాగించడం వల్ల ఇరుపక్షాలు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని, రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో పట్టింపులకు పోకుండా సామరస్యపూర్వక పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమైన వివాదం ఇరుపక్షాల మధ్య విభేదాలను తగ్గించి సుహృద్భావ వాతావరణాన్ని ఏర్పరుస్తుందని పేర్కొన్నారు. న్యాయవాదులు కూడా తమ కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించి, రాజీకి అనువైన కేసులను పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. న్యాయవ్యవస్థ అందిస్తున్న ప్రత్యామ్నాయ వివాద పరిష్కార అవకాశాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా సత్వర న్యాయం పొందడంతోపాటు కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించేందుకు సహకరించాలని మేజిస్ట్రేట్ కంబపు సూరిరెడ్డి పేర్కొన్నారు.

**మొత్తంగా 342 కేసులు పరిష్కారం..**

అనంతరం నిర్వహించిన లోక్ అదాలతో మొత్తంగా 342 కేసులు పరిష్కారం అయ్యాయి. వీటిలో పోలీస్, ప్రైవేట్ కేసులు కలిపి 94 కేసులు పరిష్కారం కాదా రూ.38,49,400/– లు జరిమానా, సెటిల్మెంట్ ద్వారా చెల్లింపులు జరిగాయి. వీటితోపాటు 244 పెట్టి కేసులలో కక్షిదారులు నేరం అంగీకరించడంతో వారికి మొత్తంగా రూ.1,96,800/– లు జరిమానా విధించింది. ఈ చలానా కేసులు 52 పరిష్కారం కాగా రూ. 23,400/– రాజీ పడిన కేసులలోని దక్షిదారులకు అవార్డు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాని గురు కృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరంకి పద్మావతి, ప్రధాన కార్యదర్శి వీర మధుసూదన్, ఉపాధ్యక్షురాలు సావిత్రి, సీనియర్ న్యాయవాదులు పొనుగోటి కిషన్ రావు, జాడి చొక్కయ్య, అమృతలూరి రామ్మోహన్ రావు, చిర్రా రవికుమార్, మేదరమెట్ల శ్రీనివాస్ రావు, న్యాయవాదులు చిర్ర సరస్వతి, సర్వేశ్వర రావు, సంధ్య, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల సొంత రాబడిపై అసెంబ్లీ తీర్మానం హర్షణీయం!

మంత్రి సీతక్క, కాంగ్రెస్ ప్రభుత్వానికి తుర్రంవారిగూడెం ప్రజాప్రతినిధుల కృతజ్ఞతలు

నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లోకే నిధుల జమ..

గ్రామ స్వరాజ్యానికి ఊతం

స్థానిక సంస్థల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయం: సర్పంచ్ కుంజా జాన్, ఉపసర్పంచ్ దరావత్ హర్షనాయక్



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం, సెప్టెంబర్ 12 :–** గ్రామ పంచాయతీల స్థానిక ఆదాయ వనరులు, సొంత రాబడి నిధులు ఇకపై నేరుగా ఆయా పంచాయతీల బ్యాంక్ ఖాతాల్లోనే జమ అయ్యేలా రాష్ట్ర శాసనసభలో ప్రత్యేక తీర్మానం ఆమోదించడం పట్ల అశ్వాపురం మండల పరిధిలోని తుర్రంవారిగూడెం గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక స్వపరిపాలనను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్కతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి తుర్రంవారిగూడెం సర్పంచ్ కుంజా జాన్, ఉప సర్పంచ్ దరావత్ హర్షనాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా జాన్, ఉప సర్పంచ్ దరావత్ హర్షనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం వల్ల పల్లెలకు చేకూరే ప్రయోజనాలను వివరించారు. పంచాయతీల సొంత రాబడి నిధులు నేరుగా గ్రామ ఖాతాల్లోకే జమ కావడం వల్ల పారిశుద్ధ్యం, తాగునీరు, అంతర్గత రహదారులు వంటి అత్యవసర అభివృద్ధి పనులను ఎవరి అనుమతుల కోసమో ఎదురుచూడకుండా సత్వరమే పూర్తి చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. గతంలో నిధుల మళ్లింపు, జాప్యం కారణంగా సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్ఫూర్తితో సర్పంచుల అధికారాలను, ఆర్థిక స్వేచ్ఛను పునరుద్ధరించేందుకు చొరవ చూపిన మంత్రి సీతక్క గ్రామీణ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా స్థానిక సంస్థలకు పూర్వవైభవం తీసుకువస్తున్న కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి పల్లె ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మణుగూరులో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం!






ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం, శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు

150 మందికి పరీక్షలు.. 40 మందికి ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక

ఇప్పటివరకు జిల్లాలో 950 మందికి పైగా ఉచిత కంటి ఆపరేషన్లు: నిర్వాహకులు

హైదరాబాద్‌లో ఉచిత వసతి, రవాణా, మందుల సౌకర్యం కల్పిస్తామని వెల్లడి

**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ (పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము) మణుగూరు, సెప్టెంబర్ 12 :–** నిరుపేద గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మణుగూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అశోక్‌నగర్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా ముగిసింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

150 మందికి ఓపీ పరీక్షలు –40 మందికి ఆపరేషన్లకు ఎంపిక

ఉదయం నుంచి ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యుల బృందం రోగులకు పరీక్షలు నిర్వహించింది. మొత్తం 150 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు, మందులను అందజేశారు. పరీక్షలు నిర్వహించిన వారిలో కంటిశుక్లం తదితర సమస్యలతో బాధపడుతున్న 40 మందిని ఉచిత శస్త్రచికిత్సల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను హైదరాబాద్‌లోని శంకర్ కంటి ఆసుపత్రికి తరలించి, అక్కడ పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు చేయించడంతో పాటు లెన్స్ అమరిక, మందులు, భోజనం, వసతి మరియు రవాణా సౌకర్యాలన్నీ సంఘం ఆధ్వర్యంలో కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 950 మందికి పైగా నిరుపేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి వారి జీవితాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. సమాజ సేవే ధ్యేయంగా భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మరిన్ని కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కేటీ గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రకాని గురుకృష్ణ, ప్రధాన కార్యదర్శి వీర మధుసూదన్, న్యాయవాదులు సరస్వతి, వాసవి, అశ్వాపురం స్వరాజారావు, హెవీ వాటర్ ప్లాంట్ మాజీ ఉద్యోగి ఎం. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి శిబిరాన్ని పరిశీలించారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం వెలకట్టలేనిదని నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం కమిటీ సభ్యులు రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపిరెడ్డి, సుంకు కనకరాజు, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, తెలంగాణ సురేష్, కాసర్ల అనిల్, అడ్వకేట్లు కె. శ్రీహరి, కపిల్ రాజు, అత్తులూరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ అభినందనీయం సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్






**పోరు తెలంగాణ ప్రతినిధి మెట్ పల్లి :** పర్యావరణ పరిరక్షణ కోసం ఉచితంగా మట్టి గణపతులు పంపిణీ చేయడం అభినందనీయం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ అన్నారు. తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మెట్ పల్లి కోర్టులో న్యాయవాదులకు ఉచిత మట్టి గణపతుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మట్టి గణపతుల్ని పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవలో భాగంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. తుల రాజేందర్ గారూ, మట్టి గణపతుల్ని పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. న్యాయవాదులు కూడా మట్టి గణపతులు పూజించి, ప్రజలకు ఆదర్శంగా ఉండటం శు భ పరిణామం అన్నారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం టీ తాగడానికి 150 స్టీల్ గ్లాసుల్ని బార్ అసోసియేషన్ కి రాజేందర్ వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, యండి వల్లియొద్దీన్, గంధ్ర ప్రవీణ్ రావు, బర్ల లక్ష్మణ్, దండబోయిన యాదగిరి, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, మ్యాన నరహరి, నేరెళ్ల శ్రీధర్, జేడి సుధాకర్, పసునూరి శ్రీనివాస్, కాజీపేట స్రవంతి, ఉడుతా ప్రశాంత్, గురిజెలా గోపి, అందె సంజయ్, రజిత ఉన్నారు.

# ఏచూరి ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి

## సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా నివాళులు

**పోరు తెలంగాణ సత్తుపల్లి కల్లూరు:** సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, వామపక్ష ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా కల్లూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సీతారాం ఏచూరి తన జీవితాంతం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ స్థాయి రాజకీయాల వరకు ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కేంద్రంలో మతతత్వ శక్తులు బలపడుతున్న సమయంలో లౌకిక భారతదేశ పరిరక్షణ కోసం ఏచూరి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువత, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన ఎప్పుడూ గళమెత్తారని తెలిపారు. సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ప్రజలపై భారాలు మోపే విధానాలకు, మతోన్మాదానికి, నిరుద్యోగానికి, రైతు--కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

"ఏచూరి ఒక జ్ఞాపకం కాదు...
ప్రజా పోరాటాలకు నిరంతర స్ఫూర్తి.
ఎర్రజెండా ఉన్నంతకాలం
ఆయన ఆశయాలు ప్రజల మధ్య జీవిస్తూనే ఉంటాయి."



ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ డివిజన్ కార్యదర్శివర్గం సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావ్, ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, మండల కమిటీ సభ్యులు గంపల శ్రీనివాస్ రావు, నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు అర్పించారు.

# పినపాక నియోజకవర్గానికి రూ.186 కోట్ల హెచ్‌ఏఎం నిధులు



## బీటీ రహదారులు, వంతెనలు, బ్రిడ్జిల అభివృద్ధికి భారీగా నిధుల మంజూరు.

## దసరాలోపే పనులు ప్రారంభం ఎమ్మెల్యే పాయం

**మణుగూరుసెప్టెంబర్ 12 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** పినపాక నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నియోజకవర్గంలోని బీటీ రహదారులు, వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణం మరియు అభివృద్ధి పనుల కోసం హెచ్‌ఏఎం నిధుల నుంచి సుమారు రూ.186 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయి. ఈ విషయాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు. మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అవసరమైన రహదారులు, వంతెనల అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మరింత మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దసరా పండుగలోపే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా, చేపట్టబోయే పనులకు సుమారు 15 సంవత్సరాలపాటు నిర్వహణ బాధ్యత కూడా సంబంధిత సంస్థలదే ఉండే విధంగా హెచ్‌ఏఎం విధానంలో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజల చిరకాల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ఇంత భారీ మొత్తంలో నిధులు మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ఆర్అండ్‌బీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు మంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ, రహదారులు, వంతెనల నిర్మాణానికి ఇంత భారీ స్థాయిలో నిధులు సమకూర్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "ఈ నిధులతో నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయి. రహదారులు, వంతెనల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పనులను వేగంగా ప్రారంభిస్తాం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి





## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాలి..

## అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ..

## బీఆర్ఎస్ నేతల భూ దందాలు బయటకు తీసేందుకే 22ఏ కేఎల్ఆర్..

**మహేశ్వరం, సెప్టెంబర్ 12 పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, సమాజంలో అంటరానితనాన్ని పెంపొందించే చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా వందేళ్లు జీవించాలని, అయితే ప్రతిపక్షంలోనే ఉండాలని, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాలని ఆయన వ్యాఖ్యానించారు. దళితులపై బీఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. దళితులపై వివక్షను కాంగ్రెస్ పార్టీ అన్ని చోట్లా వ్యతిరేకిస్తోందన్నారు. దేశంలో ఒకవైపు రాకెట్లు చంద్రమండలంపైకి వెళ్తుంటే.. మరోవైపు కులాలు, మతాల పేరుతో వివక్ష చూపడం దురదృష్టకరమన్నారు. ఇతర దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఇలాంటి ఆలోచనలు సమాజానికి మంచిది కాదన్నారు.దళితులు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తే పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దారుణమన్నారు.అంటరానితనాన్ని పెంపొందించే చర్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలు, జాతులకు సమాన హక్కులు కల్పించడమే తమ విధానమన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే హక్కు ఎవరికీ లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సమయంలో స్పీకర్‌గా ఉన్న మీరాకుమార్ దళిత మహిళ అని గుర్తు చేశారు. అలాంటి దళిత స్పీకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. కేసీఆర్ తెలంగాణకు సీఎం ఎలా అయ్యారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మనువాదానికి శ్రీకారం చుట్టాయని, రెండు పార్టీలూ దొందూ దొందేనని విమర్శించారు.

**భూ దందాలు బయటకు తీసేందుకే 22ఏ ను తీసుకురావడం జరిగిందని**

మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీ విషయంలో ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరం ప్రజలకు మేలు జరుగుతుందని, అయితే స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డికి భయం పట్టుకుందని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని ఆయన జోస్యం చెప్పారు. దళితులు కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందు ఆందోళన చేస్తే పసుపు నీళ్లు చల్లడం ఎంతటి దారుణమో ప్రజలు గమనిస్తున్నారన్నారు.గతంలో ఫార్మా సిటీ వద్దన్నవారు ఇప్పుడు ఎందుకు కావాలంటున్నారని ప్రశ్నించారు.కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. మహేశ్వరం ప్రాంతంలో ఎవరైనా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు, యువకులు ఎఫ్‌సీడీఏకు దరఖాస్తు చేసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే స్వాగతిస్తామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు వంటి నేతలు వ్యాపారాలు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు.మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు తీర్మానాలు ఇవ్వాలని సర్పంచ్‌లను కోరితే ఎమ్మెల్యే సబితారెడ్డి సంతకాలు పెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో హైటెక్ సిటీ ఏర్పాటును కూడా వ్యతిరేకించారని, ప్రస్తుతం హైటెక్ సిటీ ఎంతవరకు విస్తరించిందో ప్రజలు చూస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీ, ఏర్పాటుతో అనేక పరిశ్రమలు వస్తాయని, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేఎల్ఆర్ తెలిపారు. స్థానికంగా పుట్టి, ఇక్కడే చదువుకుని, ఇక్కడే ఉద్యోగం చేసే విధంగా అభివృద్ధి జరగబోతోందన్నారు.బీఆర్ఎస్ నేతల భూ కుంభకోణాలను బయటకు తీసేందుకే 22ఏ నిబంధనలు తీసుకొచ్చామని కేఎల్ఆర్ ఆరోపించారు. పట్టా భూములు, అసైన్డ్ భూములు, దేవాలయ భూములు, వక్ఫ్ బోర్డు భూముల విషయంలో అక్రమాలు జరిగాయని, వాటిని వెలికితీస్తామన్నారు. ఈ భూ వ్యవహారాలు బయటపడతాయనే భయంతో కేటీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు.

**కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం**

రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, కాంగ్రెస్ ఆలోచనా విధానాలతో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.సబితా ఇంద్రారెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో సబితారెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అసెంబ్లీ గేట్ ముందు చేసిన హంగామాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

**అనంతరం ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ**

కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి నాయకులు ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్, తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధ పాండురంగారెడ్డి నాయకులు రాఘవేందర్ రెడ్డి, బూడిద శ్రీకాంత్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, అల్లె బిక్షపతి, సమత, గోపాల్ రెడ్డి, కప్పల రాజు, అందుగుల సత్యనారాయణ, గాదె కుమార్, నడికుడి శివ సర్పంచులు నేనావత్ రాజు నాయక్, చేపంగి ప్రవీణ్, రాజు గొల్లూరి, దేవేందర్ నాయక్ మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 70 (3) సవరణ పట్ల హర్షం వ్యక్తం

## జిల్లా సర్పంచుల సంఘం

**కొత్తగూడెం సెప్టెంబర్ 12 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకి జమ చేయకుండా గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ చేసుకొని గ్రామపంచాయతీ అవసరాలకు తీర్మానం చేసుకొని ఖర్చు చేసుకునే విధంగా పంచాయతీ రాజ్ చట్టం - 2018 సెక్షన్ 70 (3) సవరణ చేసి అసెంబ్లీలో ఆమోదం తెలిపి చట్ట సవరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన. జిల్లా సర్పంచులు ఈ సందర్భంగా సర్పంచులుమాట్లాడుతు గ్రామపంచాయతీ అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కారం చేసుకోవడానికి పంచాయతీలకు గొప్ప అవకాశాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్

## గ్రామ అభివృద్ధిలో ఒక్కొక్క మెట్టు బతుకమ్మ మెట్ల ఘాట్ నిర్మాణం వరకు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 12 శనివారం ఓదెల మండల కేంద్రంలోని గ్రామ అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ దగ్గర్లో ఉన్న ఊర చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ కనికిరెడ్డి సతీష్.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే బతుకమ్మ పండుగకోసం పాలకవర్గం బతుకమ్మ మెట్లు ఘాట్ నిర్మించడానికి తీర్మానం చేశారు గ్రామ అభివృద్ధి పనులలో భాగంగ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రాపల్లి రాజయ్య, గొర్ల శ్రీనివాస్, దూలం సదానందం, చింతం విజయ స్వామి, పెండం లక్ష్మీ ఓదెలు, కొంద్ర లక్ష్మణ్ ,తోట ఉమా మహేశ్వరి.గోపతి ప్రవీణ్, తీర్థాల శ్రీనివాస్, బుద్ధే కుమార్,నూతి శంకర్, మాట్లా కుమార్, బోడకుంట శివన్న, చెరుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన తిరుపతిరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** సెప్టెంబర్ 12 శనివారం ఓదెల మండలం మడక గ్రామములో బిఆర్ఎస్ నాయకులు నోముల సదారెడ్డి కుమారుడు తిరుపతిరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి పడి తీవ్ర గాయాలు కావడం జరిగింది.వారి ఇంటికి వచ్చి తిరుపతి రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నోముల ఇంద్రారెడ్డి,గ్రామ అధ్యక్షులు గొర్ల కుమార్ నాయకులు ఆవుల రవీందర్, వెంకటరెడ్డి, గోషికలింగమూర్తి, సదారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సౌదరి రమేష్, తుడి సంపత్, గిద్దెమారి రమేష్, అసరికుమార్, మల్లారెడ్డి, గడ్డం అజయ్, గట్టు వినయ్, అమిదాల మొగిలి, గుంపుల ఐలయ్య,కోట సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# చిట్టాపూర్ గ్రామంలో గణేష్ మండపాల నిర్వాహకుల డిజే సిస్టం సీజ్



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గణేష్ మండప నిర్వాహకుల డిజె సౌండ్ సిస్టం ను బాల్కొండ ఎస్సై శైలేందర్ సీజ్ చేశారు.శుక్రవారం మధ్య రాత్రి 12 గంటల సమయంలో చిట్టాపూర్ గ్రామంలో ఓ గణేష్ మండప నిర్వాహకులు గణేష్ ఆగమన కార్యక్రమంలో డిజె సౌండ్ సిస్టం ప్లే చేస్తూ.. శబ్ద కాలుష్యానికి,పబ్లిక్ ఇబ్బంది కారణమైన వారిపై కేసు నమోదు చేసి,డిజె సౌండ్ సిస్టం ను సీజ్ చేసి దర్యాప్తు చేపట్టారు.డీజే లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని స్పష్టం చేశారు.



## లయన్స్ ఇంటర్నేషనల్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : బాల్కొండ మండల కేంద్రానికి చెందిన తౌటు మధు లయన్స్ ఇంటర్నేషనల్ రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను అభినందించారు. విద్యారంగంలో విశిష్ట సేవలను అందిస్తూ, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసినందుకు హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే బస్తి బాట

మాజీ కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 12, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికే భక్తి బాట కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్ తెలిపారు. శుక్రవారం శంషాబాద్ సర్కిల్ 66వ డివిజన్ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ లో పారిశుద్ధ్యం లో పెంచిందని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. సర్కిల్ అధికారులు పరిశుభ్రతకు పెద్దపీట వేసి, సీజనల్ వ్యాధులను ప్రబలకుండా చూడాలని ఆయన కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.

## బెజ్జూర్‌లో నాగుపాము, ముంగిస హోరాహోరీ పోరు

మృతి చెందిన పాము....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూర్ మండలం నాగులవాయి గ్రామంలో నాగుపాము, ముంగిస మధ్య జరిగిన పోరు స్థానికులను ఆశ్చర్యపరిచింది. శనివారం గ్రామంలోని ఓ పశువుల కొట్టం సమీపంలో ఎదురుపడిన నాగుపాము, ముంగిస మధ్య కొద్దిసేపు తీవ్ర పోరాటం జరిగింది. ముంగిస పదేపదే నాగుపాము తలపై దాడి చేయడంతో పాము తీవ్రంగా గాయపడింది. తప్పించుకునే ప్రయత్నంలో ఫెన్సింగ్ వైర్లలో చిక్కుకున్న పామును గ్రామస్తులు రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. చివరికి తీవ్ర గాయాల కారణంగా నాగుపాము మృతి చెందగా, ముంగిస అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ పోరును స్థానికులు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించడంతో వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ



**ఫోరు తెలంగాణ సెప్టెంబర్ 12 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ మండలం తెలంగాణ రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం కాగజ్‌నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం కాగజ్‌నగర్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ జావిద్, ప్రధాన కార్యదర్శిగా మురాద్ అహ్మద్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా కె. నారాయణను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు చెంద్యాల




## వినాయక విగ్రహ కమిటీలతో అశ్వాపురం సీఐ ఎల్లయ్య సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము)అశ్వాపురం: సెప్టెంబర్ 12:-** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అశ్వాపురం సీఐ సిహెచ్. ఎల్లయ్య మండలంలోని వినాయక విగ్రహ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పోలీసుల సూచనలు, నిబంధనలను కమిటీ సభ్యులకు వివరించారు. రోడ్డు ఆక్రమిస్తూ గణేష్ మండపాలు నిర్మించవద్దని ప్రజలకు, ట్రాఫిక్ అవాంతరం లేకుండా మండపాలను నిర్మించుకోవాలని సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని,మండపాల వద్ద భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.

డీజేలు, వినియోగం నిశిద్ధము.

మైక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు.రాత్రి 10తరువాత ఎటువంటి మైకులు వినియోగించకూడదు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,రహదారులను పూర్తిగా దిగ్బంధించకుండా చూడాలని సూచించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసుల సూచనలు, నిర్దేశించిన మార్గాల్లోనే నిర్వహించాలని, యువత శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, గొడవలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ ఎల్లయ్య హెచ్చరించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## ఫ్యూచర్ సిటీతోనే మహేశ్వరం అభివృద్ధి

పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తే బీఆర్ఎస్ నేతల కుటుంబాలకు భూములు కేటాయిస్తాం.

హరీశ్‌రావు, కేటీఆర్‌కు కేఎల్ఆర్ సవాల్..

**మహేశ్వరం, సెప్టెంబర్ 12, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, దమ్ము ధైర్యం ఉంటే హరీశ్‌రావు, కేటీఆర్ కుటుంబ సభ్యులు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) సవాల్ విసిరారు.వారు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొస్తే వారి కుటుంబ సభ్యులకు ఫ్యూచర్ సిటీలో భూములు కేటాయిస్తామని ప్రకటించారు.ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే హరీశ్‌రావు, కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

**కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి..**

రాష్ట్రంలో మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని కేఎల్ఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజల సంక్షేమం కోసం సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు రవాణా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షలలోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రకటిస్తున్న హరీశ్‌రావు, కేటీఆర్‌లకు రాజకీయంగా తగిన గుణపాఠం చెప్పాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.టీఆర్ఎస్ పాలనలో గత పదేళ్లలో భూకబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడి వేల కోట్ల రూపాయలు దండుకున్న బావబామ్మర్దులు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మోసం చేయాలని ప్రయత్నిస్తే ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

**భూముల ధరలకు రెక్కలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీని ప్రకటించక ముందు తుక్కుగూడ--శ్రీశైలం హైవేపై ఎకరం భూమి ధర రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు ఉండేదని కేఎల్ఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఎకరం రూ.8 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు పలుకుతోందన్నారు. ఫ్యూచర్ సిటీ కారణంగా విద్య, వైద్యం తదితర రంగాల్లో పరిశ్రమలు నెలకొల్పేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారవేత్తలు ముందుకొస్తున్నారని తెలిపారు.రంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన మహేశ్వరం ప్రాంతానికి ఫ్యూచర్ సిటీ ద్వారా అనేక ప్రాజెక్టులు రావడం శుభసూచకమని అభివర్ణించారు. ఈ ప్రాంత అభివృద్ధిని జీర్ణించుకోలేని సబితా ఇంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులతో కలిసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర నాయకుల అండతో మంత్రిగా, ఎమ్మెల్యేగా అంచెలంచెలుగా ఎదిగిన సబితా ఇంద్రారెడ్డి అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలతో కలిసి టీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి పొందారని కేఎల్ఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఒకలా, టీఆర్ఎస్‌లోకి వెళ్లిన తర్వాత మరోలా మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ నాయకులను



విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెందిన భూములను బినామీ పేర్లతో కబ్జా చేశారంటూ సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారు. బినామీదారులపై సమగ్ర విచారణ జరిపించి, అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో విలీనం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. అయితే సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ సర్పంచులతో తీర్మానాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్న టీఆర్ఎస్ నాయకులను ప్రజలే నిలదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కేఎల్ఆర్ పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఆరోపణలు

కిందిస్థాయి వ్యక్తుల ద్వారా వసూళ్ల ప్రచారం.....

స్క్రీన్‌షాట్లతో కలకలం.....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్‌లో ఓ పోలీస్ అధికారిపై అవినీతి ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంతో సదరు అధికారికి సంబంధాలు ఉన్నాయంటూ గతంలో ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల స్థాయిలో విచారణ జరిగినట్లు తెలుస్తోంది. తాజాగా సదరు అధికారిపై చర్యలు లేదా బదిలీ తప్పదనే ప్రచారం నేపథ్యంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారుల నుంచి కిందిస్థాయి వ్యక్తుల ద్వారా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. 'సార్ ఇక ఉండరు' అంటూ కొంతమంది వ్యాపారులను సంప్రదించి నగదు వసూళ్లు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించినవిగా చెబుతున్న కొన్ని ఆడియో రికార్డులు, డబ్బులు బదిలీ చేసినట్లు చూపించే స్క్రీన్‌షాట్లు బయటకు రావడం కలకలం రేపుతోంది. అయితే వీటి నిజానిజాలు, వాటిలోని వ్యక్తుల వివరాలు అధికారికంగా




నిర్ధారించాల్సి ఉంది. మరోవైపు, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లేదా వాహనాలను పట్టుకున్న అనంతరం మధ్యవర్తుల ద్వారా వ్యవహారాలను సెటిల్ చేసి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఇంటెలిజెన్స్ లేదా ఇతర ఉన్నతాధికారుల విచారణ జరిగినట్లు స్థానికంగా ప్రచారం ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన అధికారిక నివేదిక వివరాలు ప్రస్తుతం బహిరంగంగా అందుబాటులో లేవు. కాగజ్‌నగర్ ప్రాంతంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కొత్త విషయం కాదు. గతంలోనూ భారీ మొత్తంలో పీడీఎస్ బియ్యం పట్టుబడిన ఘటనలు నమోదయ్యాయి. 2026 ఏప్రిల్‌లో కాగజ్‌నగర్‌లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐగా పనిచేసిన అధికారిపై అవినీతి ఆరోపణలపై విచారణ అనంతరం సస్పెన్షన్ విధించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇటీవల కూడా కాగజ్‌నగర్‌లో 18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఆడియోలు, స్క్రీన్‌షాట్లపై సమగ్ర దర్యాప్తు జరిపి వాటి ప్రామాణికతను నిర్ధారించాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమైతే సంబంధిత అధికారులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి కూడా తన వాదనను వెల్లడించే అవకాశం ఇవ్వాలని, పూర్తి విచారణ అనంతరం మాత్రమే వాస్తవాలను నిర్ధారించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## రోడ్లు ఇలా ఉంటే నడిచేది ఎలా

మరమ్మతులు చేపట్టాలి....

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్.....



**ఫోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం మండలంలోని ఎక్స్‌రోడ్ నుంచి తేజపూర్, తేజిగూడ, ఘాట్‌జనగాం, కిరిడి, నవెగూడ, ఇందాని తదితర గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ అన్నారు. వర్షాకాలంలో రోడ్డుపై గుంతల్లో నీరు చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు వెళ్లే ప్రజలు కూడా ఈ మార్గాన్నే వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జగిత్యాల జిల్లా ఎండపల్లిలో విషాదం

BRS మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆత్మహత్య



**పోరు తెలంగాణ, జగిత్యాల, సెప్టెంబర్ 12 :** జగిత్యాల జిల్లా, ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ గుల్లకోట లోని తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ వేడుకున్నట్లు తెలుస్తోంది. జగన్ అకాల మరణంతో పార్టీ శ్రేణులు, మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్రస్థాయి యోగాసన, ఛాంపియన్షిప్ లో మహతి ఆశ్రమ విద్యార్థులు ఎంపిక




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : కరీంనగర్ లో నిర్వహించిన 13 వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్,యోగాసన ఛాంపియన్‌షిప్ లో బాల్కొండ మహతి ఆశ్రమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో 16-–18 సంవత్సరాల వయస్సు విభాగంలో మహతి ఆశ్రమ విద్యార్థిని జాదవ్ లావణ్య 3వ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుంది. ఈ ఘన విజయంతో ఆమె జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపికైంది. ఇందు 4వ స్థానం సాధించి మెరిట్ సర్టిఫికెట్ ను పొందింది. ఈ విషయాన్ని యోగా ఇన్‌స్ట్రక్టర్ సల్ల గిరిగె అశోక్ కుమార్ తెలిపారు. విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆయన అన్నారు. లావణ్య జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయానికి సహకరించిన మహతి ఆశ్రమ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు శిక్షకులకు అభినందనలు తెలిపారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో 46వ రోజుకు చేరిన వర్ష వాస్ గ్రంథ పఠనం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో గత 35 ఏళ్లుగా నిర్వహిస్తున్న వర్ష వాస్ గ్రంథ పఠన కార్యక్రమం శనివారం 46వ రోజుకు చేరింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రపై ఉపాసకులు కొబ్రగడే కుమార్, పాండుజి జాడే గ్రంథ పఠనం నిర్వహించారు. బహుజన నాయకులతో పాటు సామాజిక సాహితీవేత్తల జీవిత చరిత్ర గ్రంథాలను పఠించడంతో పాటు, తథాగత బుద్ధుని మార్గాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్, వర్ష వాస్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు వివరించారు. ప్రతి ఏటా ఆషాఢ పౌర్ణమి నుంచి అశ్వయుజ పౌర్ణమి వరకు మూడు నెలల పాటు ప్రతిరోజూ సాయంత్రం 7 నుంచి 9 గంటల వరకు ఈ గ్రంథ పఠనం కొనసాగుతుంది.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం

# పర్యావరణాన్ని కాపాడుదాం





బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

బేరి రామచందర్ యాదవ్.

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 12 :** గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల నేతాజీ నగర్ కాలనీలో మట్టి వినాయకులు పంపిణీ: కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు ఆనంద్ డిఈఈ, సూపర్వైజర్ భరత్, రాందాస్ సూపర్వైజర్, వారి సహకారంతో మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం కాలనీ ప్రజలకు అవగాహన కలిగించిన బేరి రామచందర్ యాదవ్. ప్లాస్టర్ ప్యారేజ్ వంటి రసాయనాల రంగులతో తయారుచేసిన వినాయకుల విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణం లో కాలుష్యం చాలా పెరిగిపోతుంది. ప్లాస్టర్ ప్యాలెస్ రసాయనాల రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా చెరువు నీళ్ళు కలుషితమై నీటి లోని జలచరాలు మరియు పశువులు ఆ నీళ్ల తాగి చనిపోతున్నాయి. పశుపక్షాదులకు నష్టం జరుగుతుంది. కాబట్టి మనందరం మట్టి వినాయకులకు పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం. రాబోయే తరానికి మంచి నీరు మంచి గాలి మంచి వాతావరణం మంచి సొసైటీ అందియాలని ఇది మన అందరి బాధ్యత మనందరం ఐక్యమత్యంతో ఈ యొక్క మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావాలి మట్టి వినాయకులనే పూజించాలి. జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, ఎన్ ఎన్ రెడ్డి బోటిక్ టెక్స్టైల్స్ ప్రోప్రైటర్ కుషన్ రెడ్డి, బీసీ కులాల ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, శేరిలింగంపల్లి ముదిరాజ్ సంఘం ఇన్చార్జి కొత్త మనోజ్, మార్వాడి శంకర్, నరేష్, సురేష్ నాయక్, రంగస్వామి, బేరి చంద్రశేఖర్ యాదవ్, కృష్ణ గౌడ్, అశోక్, మరియు కాలనీ పెద్దలు యువజన నాయకులు పాల్గొన్నారు

# చిరస్మరణీయుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఎం.బి. నర్సారెడ్డి



**భద్రాచలం సెప్టెంబర్ 12 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** కమ్యూనిస్టు ఉద్యమానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప నాయకుడు ఏచూరి అని కొనియాడారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సభ భద్రాచలం పట్టణంలోని బండారు చంద్రరావు భవనంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి ఎం.బి. నర్సారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలతో మమేకమైన సీతారాం ఏచూరి తన జీవితాన్ని కమ్యూనిస్టు సిద్ధాంతాలకు, కార్మికులు, కర్షకులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల సాధనకు అంకితం చేశారని అన్నారు. సీపీఎం కేంద్ర నాయకత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ నిర్మాణానికి, ప్రజా ఉద్యమాల బలోపేతానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలో మతతత్వ శక్తులు బలపడుతున్న సమయంలో లౌకికవాదాన్ని కాపాడేందుకు ఏచూరి ముందుండి పోరాడారని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పార్లమెంటరీ రాజకీయాల్లోనూ ప్రజల గొంతుకగా నిలిచి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రశ్నించారని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన నిరంతరం పనిచేశారని అన్నారు. నేడు దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను నిర్మించడమే సీతారాం ఏచూరికి మనమిచ్చే నిజమైన నివాళి అని నర్సారెడ్డి స్పష్టం చేశారు. సీతారాశీ ఏచూరి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరాయంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వారి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి సీనియర్ నాయకులు బీబీజీ తిలక్ పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు కుంజా శ్రీను సన్ప భూపేంద్ర ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు సిఐటి నాయకులు రామకృష్ణ ఐద్వా నాయకులు ఎం సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## క్యూర్ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఎమ్మెల్యే హరీష్ బాబు....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి హైదరాబాద్:** క్యూర్ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీలో డిమాండ్ చేశారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు, 1955 జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో కొత్త చట్టం తీసుకురావడం ద్వారా స్థానిక సంస్థల అధికారాలు తగ్గే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. క్యూర్ బిల్లుతో ఆస్తిపన్ను పెరిగే భారం పేద, మధ్యతరగతి ప్రజలపై పడుతుందని, మేయర్లు, కార్పొరేటర్ల అధికారాలు పరిమితం కావచ్చని అన్నారు. హైదరాబాద్ ప్రజలకు అధికారం కావాలి కానీ పెత్తనం వద్దని పేర్కొన్నారు. బిల్లును బీజేపీ వ్యతిరేకిస్తోందని, ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిర్పూర్ నియోజకవర్గంలో అటవీశాఖతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకెళ్లారు. పోడు రైతులు, గొర్రెల కాపరులు, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, అభివృద్ధి పనులకు అటవీశాఖ నుంచి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ప్రజల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల హరీష్ బాబు, అటవీ అధికారుల మధ్య అంశం ప్రజా చర్చకు వచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి.

## సీతారాం ఏచూరి

## ఆశయాల సాధనకు కృషి చేయాలి

దుర్గం దినకర్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి రెండో వర్ధంతి కార్యక్రమం శనివారం జరిగింది. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి ఉద్యమం నుంచి సిపిఎం జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగిన ఏచూరి, రాజ్యసభలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని, వామపక్ష పార్టీల ఐక్యతకు కృషి చేశారని గుర్తు చేశారు. నేటి తరం నాయకులు ఏచూరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. చట్టసభలు ప్రజా సమస్యలను పరిష్కరించే బదులు వ్యక్తిగత దూషణలతో ప్రజలను మోసం చేస్తున్నాయని దినకర్ విమర్శించారు. ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని, తెల్ల రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు

## రాజీమార్గమే రాజమార్గం లక్షేటిపేట

## జూనియర్ సివిల్ జడ్జి ఇంచార్జీ బి కృష్ణ తేజ




**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 12 :** రాజీమార్గమే రాజమార్గమని లక్షెట్టిపేట కోర్టు ఇంచార్జీ జూనియర్ సివిల్ జడ్జి బి కృష్ణ తేజ పేర్కొన్నారు. శనివారం లక్షెట్టిపేట కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కక్షిదారులు చిన్నచిన్న కేసులలో ఇరుక్కుని పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టు తిరుగుకుండా లోక్ అదాలత్ లో రాజీకి వచ్చినట్టయితే కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. చిన్న చిన్న కేసుల్లో ఇరుక్కున్న వారు ప్రతి ఒక్కరూ లోకాఅదాలతో ఆశ్రయించి కేసులలో రాజీ కావాలని సూచించారు. ఇలాంటి లోక్ అదాలత్ లు కచ్చిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ లోకఅదాలత్ లు విజయవంతం కావడానికి సహకరించిన పోలీసులు మరియు కోర్టు సిబ్బంది న్యాయవాదులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి బి. కృష్ణ తేజ, లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవింద్ సీనియర్, ప్రధాన కార్యదర్శి, న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమరెడ్డి, అక్కల శ్రీధర్, కారుకూరి సురేందర్, నలినీకాంత్,పద్మ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు






## ఈకో ఫ్రెండ్లీ గణేష్ (మట్టి గణేష్)

## పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 12 :** పర్యావరణాన్ని రక్షించడానికి వినాయక చవితికి మట్టి గణపతిని పూజించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం అని తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు. పర్యావరణనాన్ని రక్షించడానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈకో ఫ్రెండ్లీ గణేశ్(మట్టి గణపతి) పంపిణీ కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ సర్కిల్ సానిటేషన్ సూపర్వైజర్ కేశవులు రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని డివిజన్లో ఉన్న గ్రామ వాసులకు,కాలనీ వాసులకు పంపిణీ చేసిన రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్. వారితో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వృత్తికే ప్రాధాన్యం

మానవ హక్కుల కమిటీ పదవికి రాథోడ్ రమేష్ రాజీనామా.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం బోరిలాల్ గూడకు చెందిన రాథోడ్ రమేష్ జిల్లా మానవ హక్కుల కమిటీ బాధ్యతలకు రాజీనామా చేశారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులకు రాజీనామా లేఖ పంపారు. జనంసాక్షి దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్న రమేష్, జర్నలిజం నిబంధనల ప్రకారం ఒకేసారి రెండు బాధ్యతలు నిర్వహించడం సరికాదని భావించి స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని, పూర్తిస్థాయిలో జర్నలిస్టుగా కలం ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడతానని రాథోడ్ రమేష్ లేఖలో స్పష్టం చేశారు.

## చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం

## కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

**ఈ వివరాలను తెలుసుకోండి..**

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది.

## జాతీయ లోక్ అదాలత్

## ద్వారా 10,955 కేసుల పరిష్కారం

సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.27.90 లక్షలకు పైగా రిఫండ్:

పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**పోరు తెలంగాణ//ఖమ్మం :** జిల్లావ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉన్న 10,955 కేసులు పరిష్కరించామని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించిన 10,955 కేసుల్లో 985 ఎఫ్ఐఆర్ కేసులు, 3,301 ఈ–పెట్టీ కేసులు, 6,621 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు, 48 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయని తెలిపారు. సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు మొత్తం రూ.27,90,612/- రిఫండ్ మొత్తాన్ని అందజేసినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు."రాజీ మార్గం రాజ మార్గం" అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా

## తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు.

## షీ జిన్‌పింగ్ బాడీ లాంగ్వేజ్‌పై ఆసక్తికర చర్చ

## భారత్‌తో సంబంధాలపై కీలక సంకేతాలా?



బ్రిక్స్ సదస్సులో షీ జిన్‌పింగ్ బాడీ లాంగ్వేజ్‌పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి చైనా సానుకూల సంకేతాలు ఇస్తుందా అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వ్యాపార ప్రతినిధుల ఉనికి, చైనా మీడియా ధోరణి మార్పు దీనికి ఉదాహరణ. మోడీ-షీ భేటీ సరిహద్దు సమస్యలు, వాణిజ్య సంబంధాలపై స్పష్టతనిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో ప్రపంచ దేశాల దృష్టి ఢిల్లీపై కేంద్రీకృతమైంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా పలువురు ప్రపంచ నాయకులు భారత్‌కు చేరుకున్నారు. ముఖ్యంగా షీ జిన్‌పింగ్ భారత పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సరిహద్దు వివాదం కారణంగా గత కొన్నేళ్లుగా భారత్--చైనా సంబంధాల్లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో.. ప్రధాని నరేంద్ర మోదీతో షీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీపై ఆసక్తి నెలకొంది. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న షీ జిన్‌పింగ్‌కు కేంద్ర సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న ఓ ఆసక్తికర దృశ్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. షీ జిన్‌పింగ్ కొంతసేపు జితిన్ ప్రసాదతో మాట్లాడటం కనిపించింది. ఈ వ్యవహారాన్ని కొందరు నిపుణులు చైనా నుంచి వస్తున్న సానుకూల సంకేతంగా విశ్లేషిస్తున్నారు.

షీ బాడీ లాంగ్వేజ్ ఏం చెబుతోంది?

మాజీ దౌత్యవేత్త సుశీల్ సింఘాల్ అభిప్రాయం ప్రకారం.. షీ జిన్‌పింగ్ భారత పర్యటన సందర్భంగా సానుకూలమైన వాతావరణాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. చైనా నాయకత్వం నుంచి వచ్చే చిన్న చిన్న సంకేతాలు కూడా దౌత్యపరంగా ప్రాధాన్యత కలిగి ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల చైనా మీడియా, ముఖ్యంగా గ్లోబల్ టైమ్స్, భారత్‌పై గతంతో పోలిస్తే సానుకూల ధోరణిలో కథనాలను ప్రచురించడం కూడా గమనించాల్సిన అంశమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ వాతావరణం, భారత్‌పై సానుకూల వ్యాఖ్యలు వంటి పరిణామాలను కూడా సంబంధాల మెరుగుదలకు సంకేతాలుగా ఆయన అభివర్ణించారు.

వ్యాపార ప్రతినిధుల బృందంపైనా దృష్టి

షీ జిన్‌పింగ్ వెంట వచ్చిన ప్రతినిధి బృందంలో వ్యాపార ప్రతినిధులకు కూడా స్థానం ఉండటం ఆసక్తిని పెంచుతోంది. భారత్‌తో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలనే చైనా ఆసక్తికి ఇది సంకేతం కావచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే భారత్ మాత్రం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా ముందుకు సాగుతోందని విశ్లేషణలు చెబుతున్నాయి. సరిహద్దు సమస్యతో పాటు వాణిజ్యం, భద్రత, ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన పలు అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

మోదీ--షీ భేటీపై ఉత్కంఠ

ఇప్పుడు అందరి దృష్టి ప్రధాని మోదీ--షీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపైనే ఉంది. ఈ భేటీలో సరిహద్దు అంశంతో పాటు భారత్--చైనా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. చిన్న చిన్న దౌత్య సంకేతాలు సానుకూలంగా కనిపిస్తున్నప్పటికీ.. భారత్--చైనా సంబంధాల్లో వాస్తవిక మార్పు ఎంతవరకు వస్తుందనేది మాత్రం మోదీ--షీ భేటీ తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## వెండి, బంగారం కంటే ఎక్కువే

## కొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్న కాపర్..!




రాగి ధరలు పెరగడమే కాకుండా, దానితో సంబంధం ఉన్న కంపెనీల స్టాక్‌లు కూడా దూసుకుపోతున్నాయి. భారత స్టాక్ మార్కెట్‌లో నమోదైన స్టాక్‌లను పరిశీలిస్తే, మంగళవారం స్టాక్ మార్కెట్ పడిపోయినప్పటికీ హిందుస్థాన్ కాపర్ షేర్ దాదాపు 5 శాతం పెరిగింది. ఇది.. విలువైన లోహాల విషయానికి వస్తే, బంగారం, వెండి అగ్రస్థానంలో ఉంటాయి. పెట్టుబడిదారులు కూడా బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. అయితే, ప్రస్తుతం రాగి కొత్త బంగారంగా కనిపిస్తోంది. రాగికి డిమాండ్ పెరగడంతో దాని ధర వేగంగా పెరిగి ఇప్పుడు రికార్డు స్థాయికి చేరుకుంది. అయితే, రాగి ధరల పెరుగుదల వెనుక అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. బంగారం ధర గతేడాది ఏకంగా 70శాతం మేర పెరిగింది. వెండి ధర 150శాతం వరకు పుంజుకుంది. ఇతర లోహాలు అల్యూమినియం, పల్లాడియం, ప్లాటినమ్, కాపర్ వంటివి కూడా గత ఏడాది దూసుకుపోయాయి. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో రాగి టన్నుకు 14వేల 737 డాలర్ల రికార్డు స్థాయికి చేరుకుంది. ఇది భారత కరెన్సీలో సుమారుగా 14 లక్షలు. ప్రపంచవ్యాప్తంగా రాగి తవ్వకం, శుద్ధి సామర్థ్యాల మధ్య పెరుగుతున్న అసమతుల్యత వల్ల.. సరఫరా ఒతిళ్లు పెరిగి, రాగి ధరలు రికార్డు స్థాయికి చేరాయని నిపుణులు అంటున్నారు. గనుల సరఫరాపై పెరుగుతున్న ఆందోళనలు, అమెరికా విధించే అవకాశం ఉన్న సుంకాల భయాల కారణంగా కొనుగోలుదారులు ఈ లోహం కోసం ఎగబడటంతో లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో రాగి ధరలు కొత్త రికార్డు స్థాయికి చేరుకున్నాయి.




## లోయర్ బెర్త్ కావాలంటే ఇలా బుక్ చేయండి

# రైల్వేలో ఈ రహస్యం చాలామందికి తెలియదు!





మీ టిక్కెట్ కన్ఫర్మ్ అయినప్పటికీ మీకు ఇంకా లోయర్ బెర్త్ దొరకడం లేదా? అలాంటి సమయంలో టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. మీరు రైలు ఎక్కిన తర్వాత, టిక్కెట్ ట్రావెలింగ్ ఎగ్జామినర్ (టిటిఇ)తో మాట్లాడవచ్చు. ఒకవేళ లోయర్ బెర్త్.. చాలా మంది ఆన్‌లైన్‌లో రైలు టిక్కెట్లు బుక్ చేసుకుంటారు. మరికొందరు ఆఫ్‌లైన్‌లో చేసుకుంటారు. కానీ ఒక విషయం మాత్రం సర్వసాధారణం. ప్రతిఒక్కరూ ముఖ్యంగా వయోవృద్ధులు, కింద సీటు, అంటే కింద బెర్త్ కావాలని కోరుకుంటారు. కానీ దురదృష్టవశాత్తు, అది అందరికీ లభించదు.

**లోయర్ బెర్త్ పొందడం ఈ విధంగా ఉంటుంది:**

మీరు మీ టిక్కెట్‌ను టిక్కెట్ కౌంటర్‌లో బుక్ చేసుకున్నా లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నా, లోయర్ బెర్త్‌లకు ఎల్లప్పుడూ అధిక డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా సీనియర్ ప్రయాణికులకు. కానీ అందరూ అంత అదృష్టవంతులు కాదు. అయితే, టిక్కెట్లు బుక్ చేసేటప్పుడు కొన్ని సులభమైన చిట్కాలను ఉపయోగించడం ద్వారా మీ అవకాశాలను ఖచ్చితంగా పెంచుకోవచ్చు. మీరు రైలు టిక్కెట్ బుక్ చేసేటప్పుడు ఎల్లప్పుడూ 'బెర్త్ ఎంపిక' ( శీట దీవతీష్ట) అనే ఆప్షన్‌ను ఎంచుకోండి. 'దిగువ బెర్త్' దీవతీష్ట)ను ఎంచుకున్నారని నిర్ధారించుకోండి. ఈ చిన్న వివరమే పెద్ద తేడాను కలిగిస్తుంది. మీరు 60 ఏళ్లు పైబడిన పురుషులైనా లేదా 45 ఏళ్లు పైబడిన మహిళలైనా, సిస్టమ్ మీకు దిగువ బెర్త్ కోసం ప్రాధాన్యత ఇస్తుంది.

ఈ ఆప్షన్‌ను గుర్తించండి:

టిక్కెట్ బుక్ చేసేటప్పుడు, 'కనీసం ఒక లోయర్ బెర్త్ కేటాయిస్తేనే బుక్ చేయండి' అనే ఆప్షన్ కోసం చూడండి. ఇది ఒక గొప్ప ఆప్షన్. లోయర్ బెర్త్ అందుబాటులో ఉంటేనే సిస్టమ్ మీ టిక్కెట్‌ను బుక్ చేస్తుంది. కానీ ఒక ప్రమాదం ఉంది. ఒకవేళ లోయర్ బెర్త్ ఖాళీగా లేకపోతే, మీ టిక్కెట్ అస్సలు బుక్ అవ్వదు.

**120 రోజుల ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోండి:**

మీకు నిజంగా లోయర్ బెర్త్ కావాలంటే మీ టిక్కెట్‌ను చాలా ముందుగానే బుక్ చేసుకోవాలి. భారతీయ రైల్వే ప్రయాణ తేదీకి 120 రోజుల ముందు వరకు టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతిస్తుంది. ముందుగా బుక్ చేసుకోవడం వల్ల మీకు లోయర్ బెర్త్ దొరికే అవకాశాలు బాగా పెరుగుతాయి. అదే ఆలస్యంగా బుక్ చేసుకోవడం వల్ల ఆ అవకాశాలు తగ్గుతాయి.

**ఒక వయోవృద్ధుడి కోటాను ఎంపిక చేసుకోండి:**

మీరు వయోవృద్ధులతో ప్రయాణిస్తున్నట్లయితే, తప్పకుండా 'వయోవృద్ధుల కోటా' ఎంపికను ఎంచుకోండి. ఈ ఎంపిక మీకు లోయర్ బెర్త్ లభించే అవకాశాలను బాగా పెంచుతుంది. అందుకే బుకింగ్ చేసేటప్పుడు ఈ ఎంపికను ఎంచుకోవడం మర్చిపోవద్దు.

**మీరు టిటిఇ తో మాట్లాడి సీటు పొందవచ్చు:**

మీ టిక్కెట్ కన్ఫర్మ్ అయినప్పటికీ మీకు ఇంకా లోయర్ బెర్త్ దొరకడం లేదా? అలాంటి సమయంలో టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. మీరు రైలు ఎక్కిన తర్వాత, టిక్కెట్ ట్రావెలింగ్ ఎగ్జామినర్ తో మాట్లాడవచ్చు. ఒకవేళ లోయర్ బెర్త్ ఖాళీగా ఉన్నా లేదా మరో ప్రయాణికుడు సీటు మార్చుకోవడానికి ఇష్టపడినా, మీకు సహాయం చేయగలరు.

## ఇంట్లోనే బిజినెస్ రూ.1,000

## పెట్టుబడితో మొదలుపెట్టి లక్షల్లో సంపాదించే ఛాన్స్!



మీకు ఆసక్తి కలిగించే వ్యాపారాన్ని ఎంచుకోండి. ఎల్లప్పుడూ ప్రారంభంలో చిన్నగా మొదలుపెట్టి, క్రమంగా వ్యాపారాన్ని విస్తరించండి. ఖర్చు, ఆదాయం పూర్తి గణనను ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. సోషల్ మీడియాను సరిగ్గా ఉపయోగించడం ద్వారా ఎక్కువ మంది కస్టమర్లను చేరుకోండి. అలాగే.. మీరు తక్కువ పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించాలని ఆలోచిస్తుంటే, ఇది మీకు మంచి బిజినెస్ ఐడియా గురించి చెబుతాము. ఈ రోజుల్లో కూడా పెద్ద దుకాణం లేదా చెప్పుకోదగ్గ పెట్టుబడి లేకుండా ఇంటి నుంచే ప్రారంభించగల చిన్న వ్యాపారాలు చాలా ఉన్నాయి. సరైన ప్రణాళిక, కఠోర శ్రమ, నిరంతర కృషితో ఈ వ్యాపారాలు క్రమంగా పెద్ద వ్యాపారాలుగా ఎదగగలవు. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు మీ మొబైల్ ఫోన్, ఇంటర్నెట్‌ను ఉపయోగించి ఇంటి నుండే ఈ వ్యాపారాలలో చాలా వాటిని ప్రారంభించవచ్చు. కేవలం 1000 రూపాయల పెట్టుబడితో ప్రారంభించి చిన్నపాటి వ్యాపారాలను నిర్వహించవచ్చు. తర్వాత కొంత పెద్ద మొత్తంలో బడ్జెట్‌ను పెంచుఉంటూ లక్షల రూపాయలు సంపాదించవచ్చుంటున్నారు వ్యాపార నిపుణులు. అలాంటి తక్కువ బడ్జెట్‌లో ప్రారంభించే బిజినెస్ ఐడియాలు ఏంటో తెలుసుకుందాం. మీరు డిజిటల్ విజిటింగ్ కార్డులను తయారు చేసి చిన్న వ్యాపారవేత్తలకు అమ్మవచ్చు. అలాగే మీరు ఇంట్లోనే దూది వత్తులను తయారు చేసి వాటిని దేవాలయాలకు, దుకాణాలకు సరఫరా చేయవచ్చు. ఇంక మీరు చేతితో కంకణాలు, ఆభరణాలు తయారు చేసి వాటిని సోషల్ మీడియా ద్వారా కూడా విక్రయించుకోవచ్చు. ఇక మీరు మఠ్రి, పాపడ్ లేదా నమ్‌కీన్ వంటి ఇంట్లో తయారుచేసిన చిరుతిళ్లను సమీపంలోని దుకాణాలలో లేదా మార్కెట్‌లో వినియోగదారులకు అమ్మవచ్చు. మీరు పాప్‌కార్న్‌ను ఇంట్లో తయారు చేసి, ప్యాకెట్లలో ప్యాక్ చేసి దగ్గరలోని దుకాణాలలో లేదా మార్కెట్‌లోని స్టాల్ ద్వారా అమ్ముకోవచ్చు. మీరు ఆన్‌లైన్‌లో డిజిటల్ ఆహ్వాన పత్రాలను సృష్టించి, విక్రయించవచ్చు. కాన్వా వంటి సాధనాలను ఉపయోగించి, మీరు వివాహాలు, పుట్టినరోజులు, ఇతర కార్యక్రమాల కోసం డిజిటల్ పత్రాలను సృష్టించి, విక్రయించవచ్చు. వాట్సాప్ రీసెల్లింగ్ ద్వారా మీరు ఉత్పత్తులను స్టాక్‌లో ఉంచాల్సిన అవసరం లేకుండా వాటిని అమ్మడం ద్వారా కమిషన్ సంపాదించవచ్చు. అంటే మీ ఉత్పత్తులను మీషో లేదా ఇతర రీసెల్లింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో షేర్ చేయడం ద్వారా డబ్బు సంపాదించవచ్చు. మీరు కంటెంట్ రైటింగ్ లేదా స్క్రిప్ట్ రైటింగ్ ద్వారా ఫ్రీలాన్స్ సేవను ప్రారంభించవచ్చు. అంటే, మీరు యూట్యూబ్ ఛానెళ్లు, బ్లాగులు, సోషల్ మీడియా కోసం కంటెంట్ రాయడం ద్వారా మంచి ఆదాయం సంపాదించవచ్చు.

మీ చిన్న వ్యాపారాన్ని ఎలా వృద్ధి చేసుకోవాలి?

మొదటగా ఆర్డర్ అందిన తర్వాతే సరుకులను సిద్ధం చేయండి. తద్వారా ఎలాంటి నష్టం జరగదు. వినియోగదారులను చేరుకోవడానికి వాట్సాప్ బిజినెస్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి ఉచిత ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించండి. ప్రారంభంలో వచ్చిన ఆదాయాన్ని ఖర్చు పెట్టకుండా, దానిని మళ్ళీ అదే వ్యాపారంలో పెట్టుబడి పెట్టండి. మీ వినియోగదారులతో మంచిగా వ్యవహరించి, సమయానికి సేవలు అందించడం ద్వారా వారి నమ్మకాన్ని గెలుచుకోండి. మీ ఉత్పత్తి లేదా సేవ నాణ్యతపై ఎల్లప్పుడూ శ్రద్ధ వహించండి.

**ఏ విషయాలను గుర్తుంచుకోవాలి?**

మీకు ఆసక్తి కలిగించే వ్యాపారాన్ని ఎంచుకోండి. ఎల్లప్పుడూ ప్రారంభంలో చిన్నగా మొదలుపెట్టి, క్రమంగా వ్యాపారాన్ని విస్తరించండి. ఖర్చు, ఆదాయం పూర్తి గణనను ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. సోషల్ మీడియాను సరిగ్గా ఉపయోగించడం ద్వారా ఎక్కువ మంది కస్టమర్లను చేరుకోండి.

## రూ.31 కోట్లకు అమ్ముడైన వాచీ దేశంలో ప్రీ-ఓన్డ్ గడియారాల జోరు



భవిష్యత్తులో ఈ పాత వాచీల విక్రయాలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. వాడిన గడియారమే కదా అని తీసిపారేయడానికి వీల్లేదు, ఎందుకంటే అది హోదాకు చిహ్నంగా మారింది. విలాసవంతమైన వస్తువులపై మోజు ఉన్నంతకాలం ఈ మార్కెట్ జోరు.. ఒక వాడిన గడియారం ఏకంగా రూ.31 కోట్లకు అమ్ముడుపోయి రికార్డు సృష్టించగా, దేశంలో ఖరీదైన ప్రీ-ఓన్డ్ వాచీల మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. ఒకప్పుడు కొత్త వాచీలకే మొగ్గు చూపిన భారతీయులు ఇప్పుడు వాడిన గడియారాలపై మక్కువ చూపుతున్నారు. రానున్న రోజుల్లో ఈ వ్యాపారం సుమారు 11 శాతం వృద్ధితో ముందుకు సాగనున్నట్లు అంచనాలు ఉన్నాయి. గతంలో ఖరీదైన గడియారాలను కొనుగోలు చేయాలంటే షోరూమ్లకు మాత్రమే వెళ్లేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గుర్తింపు పొందిన ప్రీ-ఓన్డ్ విధానం అందుబాటులోకి రావడంతో ప్రజల్లో నమ్మకం పెరిగింది. ప్రముఖ వ్యాపారులు సైతం పాత వాచీలకు అధికారికంగా భరోసా ఇస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో కొత్తవాటి బదులు పాతవి కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా రోలెక్స్, పటెక్ ఫిలిప్ లాంటి పేరున్న బ్రాండ్ల కోసం ఎగబడుతున్నారు. ఈ వాచీలు కొన్నేళ్ల పాటు వాడుకున్నా వాటి విలువ ఏమాత్రం తగ్గడం లేదు. పైగా కొన్ని ప్రత్యేక మోడళ్ల విలువ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. మార్కెట్లో వీటికి భారీ గిరాకీ ఉండటంతో వీటిని పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. అంతర్జాల వేదికగా ఇవి సులభంగా దొరుకుతుండటం మరో సానుకూల అంశం. ఖరీదైన బ్రాండ్లకు చెందిన కొత్త మోడళ్ల ధరలు భారీగా పెరిగిపోయాయి. సగటున ఏడాదికి 11 నుంచి 12 శాతం వరకు ధరలు పెరుగుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. విదేశీ మారకద్రవ్య విలువల్లో మార్పులు, పెరిగిన బంగారం ధరలు ఇందుకు ప్రధాన కారణం. దీంతో కొత్తవి కొనడం కన్నా వాడినవి తీసుకోవడమే ఉత్తమమని పలువురు భావిస్తున్నారు. ఈ పరిణామం దేశవ్యాప్తంగా సెకండ్ హ్యాండ్ మార్కెట్ దశను మలుపు తిప్పింది. సాధారణంగా కొన్ని ప్రత్యేక వాచీల కోసం సంవత్సరాల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఉదాహరణకు రోలెక్స్ డేటోనా లాంటి వాచీలు షోరూమ్లలో వెంటనే దొరకవు. గిరాకీ ఎక్కువగా, సరఫరా తక్కువగా ఉండటంతో నిరీక్షణ తప్పనిసరి అవుతోంది. కానీ వాడిన వాచీల మార్కెట్లో ఇవి వెంటనే చేతికి అందుతాయి. కాకపోతే అసలు ధర కన్నా కాస్త ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. అయినప్పటికీ కొనుగోలుదారులు వెనక్కి తగ్గడం లేదు. భారతదేశంలో వాచీల పరిశ్రమ ఏటా 12 నుంచి 15 శాతం వృద్ధితో పరుగులు పెడుతోంది. సులభ వాయిదాల పద్ధతిలో కొనుగోలు చేసే అవకాశం ఉండటం దీనికి మరింత కలిసొచ్చింది. ఒకప్పుడు కేవలం సంపన్నులకే పరిమితమైన ఈ గడియారాలు ఇప్పుడు మధ్యతరగతి వారిని సైతం ఆకర్షిస్తున్నాయి. స్మార్ట్ వాచీలకు దీటుగా మెకానికల్ గడియారాలపై యువత మక్కువ పెంచుకోవడం గమనార్హం. మరోవైపు నకిలీ వాచీల భయం కూడా కొనుగోలుదారులను అప్రమత్తం చేస్తోంది. అందుకే గుర్తింపు పొందిన సంస్థల దగ్గరే కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఒరిజినల్ బాక్స్, వారంటీ కార్డు, సర్వీస్ హిస్టరీ అన్నీ సరిచూసుకున్నాకే డబ్బులు చెల్లిస్తున్నారు. సాంకేతికత పెరగడంతో కొత్త వాచీలకు ఆర్‌ఎఫ్‌ఐడీ, ఎన్‌ఎఫ్‌సీ కార్డులు ఇస్తున్నారు. దీంతో అసలైనవా, నకిలీవా అనేది సులభంగా గుర్తించే వీలు కలుగుతోంది. భవిష్యత్తులో ఈ పాత వాచీల విక్రయాలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. వాడిన గడియారమే కదా అని తీసిపారేయడానికి వీల్లేదు, ఎందుకంటే అది హోదాకు చిహ్నంగా మారింది. విలాసవంతమైన వస్తువులపై మోజు ఉన్నంతకాలం ఈ మార్కెట్ జోరు కొనసాగుతూనే ఉంటుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా బ్రాండ్లు సైతం తమ వ్యాపార వ్యూహాలను మార్చుకుంటూ కొత్త వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి.

# బ్రిక్స్‌లో ప్రధాని మోదీ దౌత్య విజయం ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం!




భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సభ్య దేశాలన్నీ న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. అంతర్జాతీయంగా పలు కీలక సంక్షోభాలు కొనసాగుతున్న వేళ.. యుద్ధాల కంటే చర్చలు, దౌత్యం ద్వారానే వివాదాలకు పరిష్కారం కనుగొనాలనే సందేశాన్ని బ్రిక్స్ దేశాలు మరోసారి స్పష్టం చేశాయి. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సభ్య దేశాలన్నీ న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. అంతర్జాతీయంగా పలు కీలక సంక్షోభాలు కొనసాగుతున్న వేళ.. యుద్ధాల కంటే చర్చలు, దౌత్యం ద్వారానే వివాదాలకు పరిష్కారం కనుగొనాలనే సందేశాన్ని బ్రిక్స్ దేశాలు మరోసారి స్పష్టం చేశాయి. బ్రిక్స్ సమావేశం అర్థవంతంగా, నిర్మాణాత్మకంగా జరిగిందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. భారతదేశం ప్రతిపాదించిన 10 ప్రతిపాదనలన్నీ ఆమోదం పొందాయని ఆయన పేర్కొన్నారు. గతంలో పశ్చిమాసియా సంక్షోభంపై సభ్య దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో విదేశాంగ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటన వెలువడలేదు. అయితే ఈసారి దేశాధినేతల స్థాయిలో ఏకాభిప్రాయం సాధించడం భారత్‌కు దౌత్యపరంగా కీలక విజయంగా మారింది. విభిన్న ప్రయోజనాలు, అభిప్రాయాలు ఉన్న దేశాలను ఒకే ఉమ్మడి ప్రకటనకు తీసుకురావడంలో భారత్ అధ్యక్షత కీలకంగా పనిచేసిందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ప్రధాని మోదీ మాట్లాడుతూ, "న్యూఢిల్లీ ప్రకటనను ఆమోదించాలని ప్రతిపాదిస్తున్నాను. న్యూఢిల్లీ ప్రకటన ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఏ సభ్యుడూ ఎలాంటి అభ్యంతరం లేవనెత్తలేదు. న్యూఢిల్లీ ప్రకటన 2026 ఏకగ్రీవంగా ఆమోదించాము" అని అన్నారు. దీంతో సమావేశ ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.

యుద్ధాలకు బదులు చర్చలే పరిష్కారం!

ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం వంటి అంశాల నేపథ్యంలో.. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యమే శాంతియుత పరిష్కార మార్గాలు అని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. భారత్ మొదటి నుంచీ అనుసరిస్తున్న దౌత్యపరమైన వైఖరికి ఇది అనుగుణంగా ఉంది. అదే సమయంలో ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో ఖండిస్తూ.. ఎలాంటి కారణంతోనూ ఉగ్రవాదాన్ని సమర్థించలేమని బ్రిక్స్ దేశాలు పునరుద్ఘాటించాయి.

ఖమీజ సంస్కరణలకు మద్దతు

ప్రపంచ పాలనా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు అవసరమని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (ఖమీజ) సహా అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని సభ్య దేశాలు స్పష్టం చేశాయి. ప్రపంచ ఆర్థిక, రాజకీయ వాస్తవాలకు అనుగుణంగా బహుపాక్షిక వ్యవస్థను మరింత సమగ్రంగా మార్చాలని పిలుపునిచ్చాయి.

వాణిజ్యం నుంచి డిజిటల్ సహకారం వరకు

బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, డిజిటల్ సహకారం, ప్రత్యామ్నాయ చెల్లింపు వ్యవస్థలు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

### నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అలవాట్లు ఇవే..

# ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్షం వద్దు సుమా



ప్రపంచ వ్యాప్తంగా రోజు రోజుకీ క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. క్యాన్సర్ లో అనేక రకాలున్నాయి. వాటిల్లో ఒకటి నోటి క్యాన్సర్. ఇది చాలా ప్రమాదకరమైన వ్యాధి. నోటి క్యాన్సర్ కారణంగా.. పెదవులు, నాలుక, బుగ్గలు, గొంతు కణజాలాలు ప్రభావితమవుతాయి. నోటి క్యాన్సర్ పొగాకుతో పాటు..అనేక ఇతర కారణాల వల్ల కూడా వస్తుందని మీకు తెలుసా? అవును నోటి క్యాన్సర్ ప్రమాదం పెరగడానికి గల కారణాలు ఏమిటి? దాని లక్షణాలు ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.. నోటి క్యాన్సర్ ని ఓరల్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. పెదవులు, నాలుక, చిగుళ్ళు, బుగ్గల లోపలి భాగం, అంగిలి, గొంతు కణజాలాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి. పొగాకు, సిగరెట్లు దీనికి ప్రధాన కారణాలుగా పరిగణించబడుతున్నాయి. అయితే ఈ వ్యాధి బారిన తక్కువ శ్రద్ధ పెట్టే అనేక ఇతర కారణాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి క్యాన్సర్ ధూమపానంతో పాటు, అనారోగ్యకరమైన జీవనశైలి కూడా కారణమవుతుంది. ఈ రోజు ఏ అలవాట్లు నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి? దీనిని ఎలా గుర్తించాలో తెలుసుకుందాం..

**నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే 5 అలవాట్లు:**

**పొగాకు, ధూమపానం:** పొగాకు నమలడం, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు కాల్చడం నోటి క్యాన్సర్‌కు అతిపెద్ద కారణాలు. పొగాకులో ఉండే నికోటిన్, క్యాన్సర్ కారక అంశాలు నోటి కణజాలాలను దెబ్బతీస్తాయి. దీనివల్ల క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందుతాయి.

**మద్యం సేవించడం:** ఆల్కహాల్ నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ఆల్కహాల్, పొగాకు రెండింటినీ ఉపయోగించేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**అనారోగ్యకరమైన ఆహారం, పోషక లోపాలు:** పండ్లు, కూరగాయలు తక్కువగా తినడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు లోపానికి దారితీస్తాయి. ఎందుకంటే పండ్లు, కూరగాయలు తినడం వలన కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. వీటిని తినక పోవడం వలన శరీరంలో విటమిన్ల లోపం ఏర్పడి.. నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

**నోటి పరిశుభ్రత నిర్లక్షం:** దంతాలు, నోటిని సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం వల్ల బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుంది. ఇది దీర్ఘకాలంలో నోటి క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**ఇన్ఫెక్షన్:** కొన్ని రకాల వైరస్ నోటి క్యాన్సర్‌కు కారణమవుతుంది.ఈ వైరస్ అసురక్షిత శారీరక కలయిక లేదా ఈ వైరస్ సోకిన వ్యక్తితో కలయిక ద్వారా వ్యాపిస్తుంది.

**నోటి క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?**

నోటిలో లేదా పెదవులపై దీర్ఘకాలికంగా ఉండి నయం కాని పుండు లేదా గడ్డ

నోరు లేదా గొంతులో నిరంతర నొప్పి.

గొంతు లేదా నోటిలో తెలుపు లేదా ఎరుపు దద్దుర్లు.

మింగడానికి లేదా నమలడానికి ఇబ్బంది.

స్వరంలో మార్పు లేదా నిరంతర గొంతు నొప్పి.

నోటి నుంచి రక్తస్రావం లేదా దంతాలు వదులు అవ్వడం

మెడ లేదా దవడలో వాపు.

నోటి క్యాన్సర్ ప్రమాద నివారణకు ఏమి చేయాలంటే

పొగాకు, ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలి.

మద్యం అస్సలు తాగవద్దు. కొద్ది మోతాదులో తాగడం కూడా ఆరోగ్యానికి హానికరం.

సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఇందులో పండ్లు, ఆకుపచ్చ కూరగాయలనుచేర్చుకోవాలి

క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించుకోవాలి. నోటి పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోవాలి.

వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ ను నివారించండి.

# చిన్నగా ఉందనుకోకండి.. వర్షకాలంలో బోడకాకరతో బోలెడు లాభాలు!











బోడ కాకరకాయ తెలియని వారు ఎవరుంటారు చెప్పండి. వీటితో కర్రీ వండితే ఉండే టేస్ట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకర కర్రీతో రుచి మాత్రమే కాదండోయ్, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. కాగా, వర్షాకాలంలో బోడకాకర కాయ తినడం వలన ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.

బోడ కాకర కాయను కూరగాయల్లోనే కింగ్ అంటారు. ఎందుకంటే చికెన్, మటన్‌లో లభించనన్ని పోషకాలు ఇందులో లభిస్తాయి. అందుకే చాలా మంది బోడ కాకర కాయ తినాలని చెబుతుంటారు. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఇవి ఎక్కువగా లభిస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో బోడ కాకర తినడం వలన వైరల్ ఇన్ఫెక్షన్స్ దరి చేరవంట. ఇందులో అన్నిరకాల విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ ఈ కాకరను మీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతుంటారు.

బోడ కాకరలో శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు లభిస్తాయి. విటమిన్స్,అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్ఫరస్, ఇవన్నీ ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా వీటిని తినాలంటారు. అదే విధంగా డయాబెటీస్ ఉన్న వారు వర్షాకాలంలో బోడ కాకర కాయను తినడం వల ఇది రక్తంలోని చక్కర స్థాయిలను నియంత్రిస్తుందంట. ఇందులో గ్లైసెమిక్ ఎక్కువగా ఉండటం వలన ఇది డయాబెటీస్ రోగులకు చాలా మేలు చేస్తుందంట.

అదేవిధంగా బోడకాకరలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. అలాగే ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్ఫరస్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందు వలన బోడ కాకరను తినడం వలన క్యాన్సర్ వంటి సమస్యలు దరి చేరవంట. అంతే కాకుండా ఇది రక్త పోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె సమస్యలు రాకుండా చేస్తుందంట.

అలాగే బోడ కాకరలో విటమిన్ సి, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందువలన ఇది ఎముకల బలానికి చాలా మంచిది. అలాగే దీనిని వర్షాకాలంలో తినడం వలన వైరల్ ఇన్ఫెక్షన్స్, జలుబు, దగ్గు , వైరల్ ఫీవర్స్ నుంచి రక్షణ కలిపిస్తుందంట. అంతే కాకుండా బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటం వలన ఇది రక్తపోటు సమస్యతో బాధపడే వారికి మంచి ఔషధం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

బరువు తగ్గాలి అనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిదంట. దీనిని ప్రతి రోజూ తినడం వలన ఇది బరువును నియంత్రిస్తుందంట. ఎందుకంటే? బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. అందువలన దీనిని ప్రతి తీరోజూ తీసుకుంటే, ఇది కడుపు నిండిన భావన కలిగి అధిక ఆకలిని నియంత్రిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

### ఇవి ట్యాబ్లెట్స్ కాదు.. ప్రాణాలు తీసే కిల్లర్స్..

# చీటీకిమాటికి వేసుకుంటే ఇక అంతే

ఆరోగ్య నిపుణులు మందులను ఎక్కువగా, వైద్యులను సంప్రదించకుండా వాడమని ఎవరూ సిఫారసు చేయరు. కానీ ఇప్పటికీ ప్రజలు స్వీట్లలా నొప్పి నివారణ మందులను తీసుకుంటున్నారు. అయితే ఇది మీ కాలేయాన్ని దెబ్బతీస్తుందని.. క్రమంగా శరీరం మొత్తం ప్రభావితం అవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు శరీరంలోని ఏ భాగంలోనైనా నొప్పి రావడం సాధారణం.. కొంత సమయం తర్వాత అది దానంతట అదే నయమవుతుంది. ఎందుకంటే ఈ నొప్పి సాధారణంగా తప్పుడు నిద్ర భంగిమ, ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవాట్లు, ఒత్తిడి వంటి వాటి వల్ల వస్తుంది. కానీ నేటి కాలంలో ప్రజలు తలనొప్పి, ఋతు నొప్పి లేదా చిన్న శరీర నొప్పి వచ్చినప్పుడు వెంటనే మందుల దుకాణం నుంచి నొప్పి నివారణ (పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్స్) మందులు కొని వెంటనే వేసుకుంటారు.. కానీ ఈ అలవాటు క్రమంగా మీ కాలేయాన్ని దెబ్బతీస్తుందని మీకు తెలుసా..? అవును పెయిన్ కిల్లర్స్.. ప్రాణాలు తీసే కిల్లర్స్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్కులర్ సర్జన్ వెరికోస్ వెయిన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సుమిత్ కపాడియా తన ఇన్స్టాగ్రామ్ పోస్ట్‌లో పెయిన్ కిల్లర్స్ ప్రమాదం గురించి హెచ్చరించారు. నొప్పి నివారణ మాత్ర క్రమంగా అలవాటుగా మారినప్పుడు, కాలేయం దానికి మూల్యం చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. కానీ మీ కాలేయం పూర్తిగా దెబ్బతినే వరకు ఎలాంటి హెచ్చరికలు ఇవ్వదు.. అది ఆగిపోయే వరకు నిశ్శబ్దంగా పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో, నొప్పి నివారణ మందులు మీ కాలేయాన్ని నెమ్మదిగా ఎలా దెబ్బతీస్తాయో, అది కూడా ఎటువంటి లక్షణాలు లేకుండా.. ఎలా హాని తలపెడతాయి.. అనే విషయాలను తెలుసుకోండి..

**కాలేయానికి సైలెంట్ కిల్లర్ 'పెయిన్ కిల్లర్ మాత్రలు'.. ఎందుకంటే..**



మీరు సూచించిన మోతాదు కంటే కొంచెం ఎక్కువ మందు తీసుకుంటే.. అది కాలేయానికి చాలా హానికరం. ముఖ్యంగా పారాసెటమాల్ అధిక మోతాదు మీ కాలేయానికి ప్రమాదకరం. క్రమం తప్పకుండా నొప్పి నివారణ మందులు తీసుకోవడం వల్ల కాలేయ ఎంజైమ్‌లు పెరిగే ప్రమాదం పెరుగుతుంది. దీనివల్ల లక్షణాలు లేకపోయినా కాలేయం దెబ్బతింటుంది. ఇబుప్రోఫెన్ వంటి లు కాలేయ వాపును పెంచుతాయి.. కొవ్వు కాలేయాన్ని (ఫ్యాటీ లివర్) మరింత దిగజార్చుతాయి.. దీని ఫలితంగా కాలేయ వైఫల్యం, మార్పిడి జరగవచ్చు. ఆల్కహాల్ తాగిన తర్వాత పెయిన్ కిల్లర్ (నొప్పి నివారిణి) తీసుకుంటే, ఇది సాధారణంగా హ్యాంగోవర్ వల్ల వచ్చే తలనొప్పికి ఉపయోగించబడుతుంది. ఇది మీకు రిలాక్స్‌గా అనిపించవచ్చు కానీ ఇది కాలేయానికి విషపూరిత కలయిక..

వైద్యుడి సలహా లేకుండా ఎక్కువ కాలం మందు తీసుకుంటే, కాలేయం శాశ్వతంగా దెబ్బతింటుంది.

మందులు కాలేయానికి హాని కలిగించకుండా ఉండాలంటే ఏమి చేయాలి?

నిజంగా అవసరమైనప్పుడు మాత్రమే ఔషధం తీసుకోండి

సూచించిన మొత్తం కంటే ఎక్కువ మోతాదును ఎప్పుడూ తీసుకోకండి

పదే పదే తీసుకుంటుంటే వైద్యుడిని సంప్రదించండి.

### ముఖం లేదా చెట్టు ఈ చిత్రంలో మీరు చూసిందే మీ వ్యక్తిత్వం..తార్కిక వ్యక్తా లేదా భావోద్వేగ వ్యక్తా తెలుసుకోండి..



ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రాలు మెదడుకు పని కల్పించే, తెలివితేటలను పరీక్షించే సరదా ఆట మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని వెల్లడించే ఒక రకమైన వ్యక్తిత్వ పరీక్ష కూడా. ఆప్టికల్ ఇల్యూషన్ పర్సనాలిటీ టెస్ట్‌కు సంబంధించిన అనేక చిత్రాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఒక చిత్రం ఇక్కడ ఉంది. ఈ చిత్రంలో మీరు ముఖం లేదా చెట్టును చూస్తున్నారో దాని ఆధారంగా మీరు భావోద్వేగానికి లోనయ్యే వ్యక్తి కాదా అనేది తెలుసుకోండి.. సంఖ్యాశాస్త్రం, జ్యోతిష్యం మాత్రమే కాదు ఆప్టికల్ ఇల్యూషన్ పిక్చర్స్, సాముద్రిక శాస్త్రం, ముక్కు ఆకారం, పాదాల ఆకారం, శరీర ఆకారం వంటి వివిధ వ్యక్తిత్వ పరీక్షలు కూడా మనిషి జీవితాన్ని, రహస్య వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి మీకు సహాయపడతాయి. మీరు కూడా అలాంటి వ్యక్తిత్వ పరీక్షల ద్వారా అంతర్ముఖత్వం, బహిర్ముఖత్వం, కోపం, ప్రశాంతత మొదలైన మీ రహస్య లక్షణాలను తెలుసుకోవచ్చు. అదేవిధంగా నేటి వ్యక్తిత్వ పరీక్షలో భాగంగా వైరల్ అవుతున్న ఆప్టికల్ ఇల్యూషన్ పిక్చర్ ఆధారం మీరు ఎటువంటి వారో తెలుసుకోవచ్చు. ఇందులో చెట్టు లేదా ముఖం ఆధారంగా మీరు సహజమైన వ్యక్తినా లేదా భావోద్వేగ వ్యక్తినా అనేది తెలుసుకోండి.. ఈ చిత్రం మీ గురించి మీకు తెలియజేస్తుంది వైరల్‌గా మారిన ఈ ప్రత్యేకమైన ఆప్టికల్ ఇల్యూషన్ ఫోటోలో రెండు అంశాలు ఉన్నాయి. అందులో ఒక చెట్టు, ఒకటి మనిషి ముఖం. మీరు ఈ చిత్రంలో మొదట దేనిని చూస్తారో అదే మీ వ్యక్త్విత్వం.. అంటే మీరు మొదట చూసిన చిత్రం ద్వారా మీరు తార్కిక వ్యక్తినా లేదా భావోద్వేగ వ్యక్తినా అనేది తెలియజేస్తుంది.

**చెట్టు:** ఈ చిత్రంలో మీరు మొదట చెట్టును చూసినట్లయితే.. మీరు ప్రతి చిన్న విషయంపైన శ్రద్ధ చూపే వ్యక్తి. అంతేకాదు మీరు వాస్తవంలో జీవించే తార్కిక వ్యక్తి అని అర్థం. మీరు భావోద్వేగాల కంటే వాస్తవాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. ఈ మనస్తత్వం సాంకేతిక, విశ్లేషణాత్మక, ఆచరణాత్మక వాతావరణాలలో బాగా పనిచేయడానికి మీకు సహాయపడుతుంది. వీరు అన్ని విషయాలలో సత్యానికి విలువ ఇస్తారు. మీరు చెప్పే హేతుబద్ధమైన సలహా కారణంగా ఇతరుల దృష్టిలో నమ్మదగిన వ్యక్తిగా కనిపిస్తారు.

**ముఖం:** ఈ ప్రత్యేకమైన ఆప్టికల్ భ్రమ చిత్రంలో మీరు మొదట ఒక ముఖాన్ని చూస్తే.. మీరు భావోద్వేగ వ్యక్తి అని అర్థం. వీరు ఇతరుల భావాలకు విలువ ఇస్తారు. వీరు సమస్యలను ఎలా పరిష్కరిస్తారో, ఆలోచనలను ఎలా కమ్యూనికేట్ చేస్తారో లేదా ఇతరులను ఎలా అర్థం చేసుకుంటారో అనే విషయంపై సృజనాత్మకత ప్రధాన పాత్ర పోషిస్తుంది. వీరు ఇతరులను ప్రేమిస్తారు. సానుభూతితో అర్థం చేసుకుంటారు. ఇతరుల భావాలకు విలువ ఇస్తారు. వీరు చాలా సున్నితమైన మనస్కులు.

### హైదరాబాదీలకు గుడ్ న్యూస్..

# నైట్ సఫారీ మళ్లీ షురూ!



హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమైంది. కేంద్ర జూ అథారిటీ అఫ్ ఇండియా జూలలో నైట్ సఫారీ (రాత్రి పూట సఫారీ)పై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేయడంతో, హైదరాబాద్ జూలో కూడా దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలో ఉన్నప్పటికీ, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు ఒక కొత్త అనుభవాన్ని అందించబోతోంది. కేంద్ర జూ అథారిటీ అఫ్ ఇండియా జూలలో నైట్ సఫారీ (రాత్రి పూట సఫారీ) పై నిషేధాన్ని ఎత్తివేయడంతో, హైదరాబాద్ జూలో కూడా దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలో ఉంది, కానీ త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

**వివరాలివే..**

**ప్రారంభం:** ఈ నైట్ సఫారీ వచ్చే ఏడాదిలోగా అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. సమయం: రాత్రి 6:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల **వరకు ప్రత్యేకత:** రాత్రిపూట చురుకుగా ఉండే జంతువులను (నిశాచర జాతులు) ఈ సఫారీలో చూడవచ్చు.

**నెహ్రూ జూ పార్క్ గురించి**

హైదరాబాద్‌లోని బహదూర్‌పురా దగ్గర మిర్ ఆలం ట్యాంక్ పక్కన నెహ్రూ జూ పార్క్ ఉంది. దీనిని 1963 అక్టోబర్ 6న ప్రారంభించారు. దీని నిర్మాణం 1959 అక్టోబర్ 26న మొదలై నాలుగు సంవత్సరాలు పట్టింది. ఈ జూ పార్క్ 200 సంవత్సరాల క్రితం 24 తోరణాలతో నిర్మించిన మిర్ ఆలం ట్యాంక్ బండ్ పక్కన ఉంది.

**ఏమేం ఉన్నాయంటే..**

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో మొత్తం 2,240 జంతువులు నివసిస్తున్నాయి. వీటిలో 55 జాతులకు చెందిన 664 క్షీరదాలు, 97 జాతుల నుండి 1,227 పక్షులు, 38 జాతుల 341 సరీసృపాలు, 2 జాతులకు చెందిన 8 ఉభయచరాలు ఉన్నాయి. ఈ జూ సహజ వాతావరణం నివాస, వలస పక్షులను కూడా ఆకర్షిస్తుంది. నైట్ సఫారీ ప్రారంభం జంతుప్రేమికులకు, సందర్శకులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తుందని ఆశిస్తున్నారు.

# డయాబెటిస్‌కు క్యారెట్లు



నారింజ రంగులో ఉండే క్యారెట్లను వండుకోవడమే కాదు, పచ్చివిగానే కరకరా నమిలేస్తాం. వీటివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది తెలిసిన విషయమే. అయితే, క్యారెట్లు మధుమేహానికి మందుగా కూడా పనికిరావచ్చు అంటున్నది ఓ తాజా అధ్యయనం. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్‌కు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం జరిపారు. క్యారెట్లలో ఉండే ఓ రెండు పదార్థాలు పొట్టలో ఉండే బ్యాక్టీరియాను పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తాయని వాళ్లు కనుగొన్నారు. క్యారెట్లు రక్తంలో చక్కెర స్థాయులను క్రమబద్ధీకరించడంలో దోహదపడతాయని వెల్లడించారు. జంతువులు, ఎలుకల మీద ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో క్యారెట్లు తిన్నవాటి పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరిగిందని తేలింది. మనుషుల మీద ఇంకా అధ్యయనం నిర్వహించాల్సి ఉంది. ముందుముందు మధుమేహానికి క్యారెట్లు ఖర్చులేని చికిత్సగా పనికిరావచ్చని వాళ్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.